అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా,జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 196 | 24-08-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయి

**బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆర్జేడికి ఒక ఎజెండా అంటూ ఏమీ లేదని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో చిట్ చాట్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఏం మాట్లాడుతున్నరో ఆయనకే తెలియదని విమర్శించారు. బిహార్ లో ఇల్లీగల్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని, ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్యనే అని తెలియజేశారు. హిమాచల్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని, దొంగఓట్లతోనేనా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. తీవ్రమైన నేరాల్లో ఉన్న సిఎం, మంత్రులు రాజీనామా చేయాల్సిందేనని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అంశాన్ని సీరియస్ గా తీసుకున్నామని, కాళేశ్వరం ప్రాజెక్టుపై సిబిఐ దర్యాప్తు జరగాల్సిందేనని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేఖ రాసిందని, ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉంది? అని కిషన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

# స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పందేరం



2లో



- పిసిసి కోర్ కమిటీలో నేతల అభిప్రాయం
- స్థానిక ఎన్నికల వ్యూహంపై చర్చించిన భేటీ

స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎం రవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ- సభ్యుల సమావేశం జరిగింది.

## ప్రభుత్వం స్పందించకుంటే సిరిసిల్ల నేతన్నలకు ఆత్మహత్యలే శరణ్యం

**బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్: అక్షరకలం ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు అండగా నిలబడాలని బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ రాశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి సబ్సిడి విడుదల చేయాలని, రూ. 101.77 కోట్ల సెస్ బకాయిలను ప్రభుత్వం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే సిరిసిల్ల నేతన్నలకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదనను వ్యక్తం చేశారు. నేతన్నల ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కెటిఆర్ పేర్కొన్నారు.

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు



వార్త 2లో

# తక్షణం యూరియా సరఫరా చేయండి

**ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల**

రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు.



2

# 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ

వివరాలు 2లో



# యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్రాల హైడ్రామా

- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం
- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు- చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు.



4

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

- ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలన్న మంత్రి
- జూబ్లీహిల్స్‌లో 6 వేల కొత్త రేషన్ కార్డులు ఇచ్చామన్న మంత్రి
- పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని సూచన



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశం ఇస్తే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాభవన్‌లో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై కాంగ్రెస్ కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని ఆయన అన్నారు.

# తక్షణం యూరియా సరఫరా చేయండి

### ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్‌తో తుమ్మల

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రాష్ట్రానికి ఆర్ఎఫ్‌సిఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రి తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా కనీసం 50 శాతం యూరియాను ఈ వారంలోనే పంపేలా చూడాలని ఆయన సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా ఎరువుల పంపిణీ తక్షణమే జరగాలని మంత్రి స్పష్టం చేశారు. దీనికి స్పందించిన ఎఈర ఎండి, రాష్ట్రానికి కావలసిన యూరియాను త్వరలోనే సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. రైతుల అవసరాలను తీర్చడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ప్రస్తుతం 42 వేల మెట్రిక్ టన్నులు యూరియా అందుబాటులో ఉందని, ఈ రోజు మరో 6543 మెట్రిక్ టన్నుల యూరియా రానుందని మంత్రి తెలిపారు. అలాగే ఈ నెల చివరి వరకు వివిధ తేదీలలో మరో 37,877 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చే అవకాశం ఉందని తుమ్మల అన్నారు. యూరియా సరఫరా కోసం ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా మంత్రి తుమ్మల పేర్కొన్నారు. సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ఎఫ్‌సిఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు ఎన్ఎఫ్ఎల్ తెలంగాణ సేల్స్ మేనేజర్, రాజేశ్ తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి యూరియా కొతపై వారితో చర్చించారు.

# 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

### కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
### మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
### మల్కాజిగిరి సమస్యలపై చర్చ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ–టె–ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ– అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమంట్ పక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు–ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లుగా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60–80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు– చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ–, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

# హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు
నాలాలను రక్షించంతో పాటు...ఆక్రమణలు తొలగిస్తున్నాం
హైడ్రా కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్,

హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు– చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు– తర్వాత ప్రభుత్వమే జిహెచ్ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు–నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ‌ఃూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు. అలాగే, బతుకమ్మ కుంట, కూకట్పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ– సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.

# స్థానిక ఎన్నికలకు ముందే పదవులు పందేరం

### పిసిసి కోర్ కమిటీలో నేతల అభిప్రాయం
### స్థానిక ఎన్నికల వ్యూహంపై చర్చించిన భేటీ

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎం రవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ–సభ్యుల సమావేశం జరిగింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు– సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ–సులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు– సమాచారం.

# యూరియా కొరతపై కేంద్ర, రాష్ట్రాల హైడ్రామా

### రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం
### మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు– చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు–లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు–లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు– గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# -బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..

### అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు
### వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి

హైదరాబాద్,

ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు– నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు– సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు– నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు సృష్టించినట్లు– పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు– అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30–8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ–టీ–లో -క్రై–మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు– చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.




# యూరియా కోసం రైతుల అగచాట్లు

### క్యూలైన్లలో పడుతున్న తిప్పలు
### పాలమూరులో సొమ్మసిల్లిన రైతు





హైదరాబాద్,

దుక్కి దున్నినప్పటి నుంచి పంట ఇంటికొచ్చేంత వరకు రైతన్నల పరిస్థితి మరింత దారుణంగా మారుతుంది. ప్రకృతి సహకరిస్తే ప్రభుత్వం సహకరించకపోవడం పట్ల అన్నదాతలు అనేక అవస్థలు పడుతున్నారు. రైతులు పంటను కాపాడుకునేందుకు అవసరమయ్యే ఎరువులకోసం పడిగాపులు కాస్తున్నారు. పలు జిల్లాల్లో రైతులు నానా యాతన పడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందుబాటులో ఉంచకపోవడంతో అనుక్షణం ఎరువుల రాక కోసం పడిగాపులు కాస్తున్నారు. ముఖ్యంగా యూరియా ఎరువుల కోసం రైతులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పంపిణీ కేంద్రాల వద్ద నిద్రాహారాలు మాని క్యూలైన్లో రోజంతా నిలబడుతున్నారు. అయినా యూరియా దొరుకుతుందన్న నమ్మకం రైతులకు కలగడం లేదు. మహిళా రైతుల సైతం పనులన్నీ మానుకొని యూరియా కోసం గంటల తరబడి వేచి చూడడం కాంగ్రెస్ ప్రభుత్వంలోనే చూస్తున్నామని వాపోతున్నారు. ఇకపోతే యూరియాపై కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం రైతుల ప్రాణాల మీదకు తెస్తున్నది. రాత్రనక, పొద్దనక యూరియా సోకం ఆగ్రో సెంటర్ల వద్ద యూరియా కోసం పడిగాపులు కాస్తున్న అన్నదాతలు అనారోగ్యానికి గురవుతున్నారు. శనివారం ఉదయం మహబూబ్‌నగర్ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న జిల్లా సహకార మార్కెటింగ్ సంఘం వద్దకు యూరియా కోసం పెద్ద సంఖ్యలో రైతులు తరలివచ్చారు. ఈ క్రమంలో ఓ రైతుకు ఫిట్స్ రావడంతో పడిపోయారు. ఆ సమయంలో అక్కడే ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్వయంగా ఆ రైతును అంబులోకి ఎక్కించారు.

# సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

### రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి
### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

హైదరాబాద్,

సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ–ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు– ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ–ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు–, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ–÷–ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు– బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో–ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ–జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ–ఆర్ కోరారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

## ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు

ముంబై,

మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది. ఈ మేరకు ఎలాక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ..నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది.

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్

## మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు

న్యూఢిల్లీ,

:బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు- బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

## ఐదుగురు యాత్రికుల దుర్మరణం

న్యూయార్క్,

అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు- బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిప్పీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు- చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# టెక్నికల్‌గా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నా

## సిఎం రేవంత్‌ను మాత్రం కలిశా

## నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల,

టెక్నికల్‌గా తానింకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీ-స్ పంపారని తెలిపారు. నోటీ-స్‌పై న్యాయనిపుణులతో మాట్లాడి రి÷-లపై ఇస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు- వేయాలని బీఆర్ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం స్పీకర్ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యాక్షన్‌లోకి దిగారు. వచ్చే వారం నుంచి విచారణ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చారు. వారి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి కూడా నోటీ-సులు ఇచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీ-సులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీ-సులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాలయానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలిపారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు. తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన అడుగులు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి బీఆర్ఎస్



నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉందని తెలిపారు.

# నిస్వార్థ రాజకీయ నేత సురవరం !



రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయా లకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోఏ అబ్బంది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్దత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యా లయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన దిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

# ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే


## అబద్దాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి

## తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా

## అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్

బెంగళూరు,

ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాతాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే. తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# గోదావరి జలాలకు ఆంధ్ర అడ్డుకట్ట

'తెలంగాణను ఆంధ్రతో విలీనం చేసినట్టయితే ఈ ప్రాంత సాగునీటి కోసం నిర్మిస్తున్న, నిర్మించాలనుకుంటున్న పలు ప్రాజెక్టులు పూర్తికావన్న భయాందోళనలు, నదీజలాలు దిగువకు తరలించుకుపోతారన్న అనుమానాలు ఈ ప్రాంత ప్రజల్లో ఉన్నందున అన్నిరంగాల్లో అప్పటికే అభివృద్ధి చెందిన ఆంధ్రతో సమానంగా తెలంగాణను కూడా అభివృద్ధి చేసి, 1962లో హైదరాబాద్ రాష్ట్ర శాసనసభకు జరిగే ఎన్నికల్లో మూడింట రెండొంతుల మంది శాసనసభ్యులు అప్పటికీ తెలంగాణను ఆంధ్రతో కలిపేందుకు అంగీకరిస్తే విలీనం చేయవచ్చు'నని అప్పటి స్టేట్స్ రీ–ఆర్గనైజేషన్ కమిషన్ (ఎస్ఆర్‌సీ) సిఫారసు చేసింది. అయినా ఏ మాత్రం పట్టించుకోకుండా తెలంగాణను ఆంధ్ర రాష్ట్రంలో విలీనం చేసి గోదావరి జలాలకు మరణశాసనం రాసింది అప్పటి (కాంగ్రెస్) ప్రధాని నెహ్రూ, ఆయన ఒత్తిళ్లకు లొంగి విలీనానికి అంగీకరించిన అప్పటి హైదరాబాద్ ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు.గోదావరి జలాలకు మరణశాసనం– సమైక్య రాష్ట్రం: 1956 నవంబర్ 1న ఏపీ తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన నీలం సంజీవరెడ్డి (ఆంధ్ర) తన తొలి మూడేండ్ల పాలనలోనే గోదావరి జలాలకు మరణశాసనం రాశారు. అప్పటికే రెండవ పంచవర్ష ప్రణాళికలో చేర్చి, నిధుల కేటాయింపు పొంది, నిర్మాణ పనులు ప్రారంభమైన దేవునూరు బహుళార్థ సాధక ప్రాజెక్టును నిర్మించనవసరం లేదని, దీనికోసం కేటాయించిన రూ.2.20 కోట్లను పోచంపాడుకు మళ్లించాలని స్వయంగా అధికారిక లేఖను కేంద్ర ప్రభుత్వానికి రాశారు నీలం సంజీవరెడ్డి. 1959 ఆగస్టులో ప్రణాళికా సంఘం సభ్యుడు త్రివేదిని నీలం సంజీవరెడ్డి కోరినప్పుడు.. 'దేవునూరు జలవిద్యుత్తు ప్రాజెక్టును మీరు వదులుకున్నా పోచంపాడుకు నిధులను బదిలీ చేయడం కుదరద'ని స్పష్టం చేశారు.దేవునూరు ప్రాజెక్టు రద్దు: 27 టీఎంసీలకు తగ్గించి అనుమతి పొందిన ప్రాజెక్టు దేవునూరు. మెదక్ జిల్లాలో లక్ష ఎకరాలకు మంజీరా నది నుంచి సాగునీరు, హైదరాబాద్ నగరానికి 150 క్యూసెక్కుల తాగునీరు, 14,250 కిలోవాట్ల విద్యుదుత్పాదన, దిగువన ఉన్న నిజాం సాగర్‌కు నదిలో ఇసుక కొట్టుకురాకుండా నివారించడం తదితర లక్ష్యాలుగా రూ.11.95 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించాలనుకున్న దేవునూరు ప్రాజెక్టును రద్దు చేసిన 'ఘనత' కాంగ్రెస్ పాలకులదే.కాంగ్రెస్ పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం నిజాంసాగర్: 1931లోనే నిజాం ప్రభుత్వం నిర్మించిన నిజాంసాగర్ కాల్వల కింద కోటి ఆశలతో కోస్తాంధ్ర నుంచి వలసవచ్చి చెరుకు, వరి పంటలు పండిస్తున్న రైతుల నోట్లో మట్టికొట్టిన (తెలంగాణ రైతుల నోట్లో కూడా) మరో వలసవాది కాంగ్రెస్ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు. అప్పటికే నిజాంసాగర్ నీటి నిల్వ సామర్థ్యం సుమారు 30 టీఎంసీల నుంచి 11.8 టీఎంసీలకు తగ్గింది. దీనికి కారణం ఇసుక కొట్టుకురాకుండా దేవునూరు ప్రాజెక్టును మంజీరా నదిపై నిజాంసాగర్‌కు ఎగువన నిర్మించాలని నదికి ఇరువైపులా కొంత దూరం వరకు భూమి కోతకు గురికాకుండా లక్షలాది మొక్కలు నాటాలన్న నిజాం ప్రణాళికను అమలుచేయకపోవడం. అసలే 11 టీఎంసీలకు నిజాంసాగర్ నీటి నిల్వ సామర్థ్యం పడిపోయిందంటే, ఆ కొద్ది నీటిని కూడా రానివ్వకుండా ఎగువన మంజీరాపై హైదరాబాద్ పారిశ్రామిక, తాగునీటి అవసరాల కోసం సింగూరు ప్రాజెక్టును నిర్మించింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.నిజాంసాగర్ రైతులు దీన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేయగా 'మీకు నీళ్లివ్వడానికే సింగూరులో నిల్వ చేస్తున్నా'మని నమ్మించి మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమే. సింగూరు ప్రాజెక్టు కింద కాల్వలు నిర్మించి 2 టీఎంసీలతో మెదక్ జిల్లాలో 40 వేల ఎకరాలకు సాగునీరిస్తామని ఈ ప్రాంత రైతులను నమ్మించడానికి తూములు పెట్టి కాల్వలు నిర్మించకుండా వదిలివేశాయి కాంగ్రెస్ తదనంతర తెలుగుదేశం ప్రభుత్వాలు. కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా కేసీఆర్ ఉన్న సమయంలో అప్పటి సీఎం వైఎస్ఆర్‌తో (సోనియాగాంధీ చొరవతో) జరిపిన హై లెవెల్ మీటింగ్‌లో సింగూరు కాల్వలను నిర్మించాలని పట్టుబట్టారు. తదనంతరం ఎనిమిదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే రాష్ట్రంలో ఉన్నా కాల్వల పనులు పూర్తిచేయలేదు. కేసీఆర్ సీఎం అయిన తర్వాతే రైతుల పొలాలను సింగూరు నీళ్లు తడిపాయి. తగ్గిన నిజాంసాగర్ నీటి నిల్వ సామర్థ్యాన్ని రైతుల ఆందోళనల కారణంగా 11.8 టీఎంసీల నుంచి 17.8 టీఎంసీలకు పెంచినా మంజీర నీళ్లను సింగూరు నుంచి వదలకుండా హైదరాబాద్ అవసరాలకు తరలిస్తుండటం వల్ల నిజాంసాగర్ కింద యాభై వేల ఎకరాలకు కూడా సాగునీరు అందడం లేదు.ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పైన పేర్కొన్న సాగునీటి ప్రాజెక్టుల్లో వివక్ష, తీవ్ర నిర్లక్ష్యం వల్ల తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొనడంతో కన్నబిడ్డలకు ఇంత అన్నం పెట్టడానికి లక్షలాది మంది విద్యావంతులు, నిరక్షరాస్యులైన తెలంగాణ రైతు కూలీలు గల్ఫ్ దేశాలకు వలసబోయిదారుణమైన బాధలుపడ్డారు. వేలాదిగా మరణించడమో, జైలు పాలు కావడం జరిగింది. ఈ జిల్లాల్లోనే 1970 తర్వాత నక్సలైట్ ఉద్యమం మొదలై వేలాదిగా యువతీ యువకులు తుపాకులు పట్టుకొని భారతదేశమంతా మావోయిస్టు ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు.జీవం కోల్పోయిన మంజీరా: మంజీరా నది ఎగువన ఎలాంటి అనుమతులు లేకుండానే తెలంగాణ రైపేరియన్ రైట్స్‌ను హరిస్తూ మహారాష్ట్ర అప్పర్ మంజీరా డ్యాం ఎత్తు పెంచినా, నదిపై 32, ఉపనదులపై వందలాది బ్రిడ్జ్ కం బ్యారేజీలు, ప్రధాన నదిపై కర్ణాటక 5 బ్యారేజీలు కట్టినా.. ఈ వ్యాసకర్త 2002లో మంజీరా నదిపై పర్యటించి ఈ అక్రమ బ్యారేజీలను వెలుగులోకి తెచ్చేదాకా మన ప్రభుత్వాలకు, ముఖ్యంగా చంద్రబాబు ప్రభుత్వానికి సోయి రాలేదు. ప్రాజెక్టు ఆయకట్టులో బోర్లు వేసుకునే దుస్థితి నిజాంసాగర్ రైతులకు రావడానికి బాధ్యత వహించాల్సింది కాంగ్రెస్ పాలకులే.కె.ఎల్.రావు అనుమానాలే నిజమయ్యాయి: మంజీరా నీళ్ల దుస్థితి ఇలా ఉంటే నిజాం నిర్మించాలనుకున్న గోదావరి (ఆరు జిల్లాల్లో 28 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే) ప్రాజెక్టును నీలం సంజీవరెడ్డి, కాసు బ్రహ్మానందరెడ్డిల నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు 1963 జూలై 26న కేవలం 66 టీఎంసీల వినియోగంతో 5.70 లక్షల ఎకరాలకు సాగునీరిచ్చే ప్రాజెక్టుగా కుదించి నెహ్రూతో శంకుస్థాపన చేయించారు.ఒక్కరోజు ముందు శంకుస్థాపన చేసిన శ్రీశైలం డ్యాం నిర్మాణానికి పోచంపాడు మెషినరీని తరలించడంతో 1969లో తెలంగాణ తొలిదశ ఉద్యమం సందర్భంగా తెలంగాణ రీజినల్ కమిటీతో పాటు ప్రొఫెసర్ జయశంకర్, ఇతర నేతలు ఈ ప్రాజెక్టు జాప్యం, నిధుల కొరతపై ప్రశ్నించిన తర్వాతే కొద్దిగా నిధులు విడుదల చేశారు. పోచంపాడు పేరును అప్పటి సీఎం చెన్నారెడ్డి శ్రీరాంసాగర్‌గా మార్చి (జీవో నెం.355 తేదీ 20.11.78) ఆయకట్టును తొలిదశ 9,54,000 ఎకరాలు, రెండో దశ 4,40,000 ఎకరాలు, వరదకాల్వ మరో 2,00,000 ఎకరాలు పెంచినా ఈ పనులన్నీ పూర్తికావడానికి నాలుగు దశాబ్దాల జాప్యం జరిగింది.ఈలోగా శ్రీరాంసాగర్‌కు ఎగువన గోదావరి ప్రధాన నదిపై బాబ్లీతో పాటు 13 బ్యారేజీలు, ఉప నదులు, వాగులపై వందల సంఖ్యలో బ్యారేజీలు నిర్మించడంతో 196 టీఎంసీలను వినియోగించాల్సిన శ్రీరాంసాగర్‌కు చుక్క నీరు రావడమే కరువైంది. క్లౌడ్ బరస్ట్ అయి భారీ వర్షాలు ఎగువన కురిసినప్పుడే ఈ ప్రాజెక్టుకు నీరు చేరుతుంది. సమైక్య రాష్ట్రంలో ఈ ప్రాజెక్టు వివక్షకు, నిర్లక్ష్యానికి గురైనందున ఏనాడూ మొదటి దశలో సగం ఆయకట్టుకు కూడా నీళ్లు రాలేదు. రెండో దశ కాల్వలు, వరద కాల్వల్లో చుక్క నీరు రాలేదు. అలీ నవాజ్ జంగ్ నిర్మించాలనుకున్న పెన్‌గంగా, ప్రాణహిత, ఇచ్చంపల్లి ప్రాజెక్టులను నీలం సంజీవరెడ్డి నుంచి కిరణ్‌కుమార్ రెడ్డి దాకా కాంగ్రెస్, టీడీపీ ముఖ్యమంత్రులెవరూ నిర్మించడానికి ఎలాంటి ప్రయత్నం కూడా చేయలేదు.దుబాయి, బొంబాయి, బొగ్గుబాయి, బస్తర్: ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పైన పేర్కొన్న సాగునీటి ప్రాజెక్టుల్లో వివక్ష, తీవ్ర నిర్లక్ష్యం వల్ల తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు నెలకొనడంతో కన్నబిడ్డలకు ఇంత అన్నం పెట్టడానికి లక్షలాది మంది విద్యావంతులు, నిరక్షరాస్యులైన తెలంగాణ రైతు కూలీలు గల్ఫ్ దేశాలకు వలసబోయి దారుణమైన బాధలుపడ్డారు. వేలాదిగా మరణించడమో, జైలు పాలు కావడం జరిగింది. ఈ జిల్లాల్లోనే 1970 తర్వాత నక్సలైట్ ఉద్యమం మొదలై వేలాదిగా యువతీ యువకులు తుపాకులు పట్టుకొని భారతదేశమంతా మావోయిస్టు ఉద్యమాన్ని తీవ్రతరం చేశారు.పీపుల్స్‌వార్ మాజీ కార్యదర్శి గణపతి (ముప్పాళ లక్ష్మణరావు) నుంచి ప్రస్తుత కేంద్ర కమిటీ నేత మల్లోజుల వేణుగోపాలరావు వరకు ఉత్తర తెలంగాణకు చెందిన అగ్రనేతలే. అబూజ్‌మడ్‌లో మరణిస్తున్న వందలాది మంది విప్లవకారుల్లో డజన్ల మంది ఉత్తర తెలంగాణవారే. తెలంగాణ తొలిదశ ఉద్యమాన్ని అణచివేయగానే నక్సలైట్ ఉద్యమాన్ని తెలంగాణలో ప్రారంభించిన నక్సలైట్లే కొండపల్లి, సత్యమూర్తిల నాయకత్వం నుంచి బయటపడి, మలిదశ తెలంగాణ ఉద్యమానికి సన్నద్ధమయ్యారు.

# నియోజకవర్గ అభివృద్ధి ఓర్వలేక దొంగ ధర్నాలు

**మంగపేట, ఆగస్టు 23 ( అక్షర కలం ) :**

మంత్రి సీతక్క ములుగు నియోజకవర్గాన్ని చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు దొంగ ధర్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పాయం అనిత విమర్శించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు, మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరాం రెడ్డి సూచనల మేరకు శనివారం స్థానిక విలేకరులతో పాయం అనిత మాట్లాడుతూ రైతును ఆదుకునేది, కాపాడుకునేది కూడా కాంగ్రెస్ పార్టీనే అన్నారు. ములుగు జిల్లాలో అందరూ ఇండ్లు కట్టుకున్న తర్వాతే నేను ఇల్లు కట్టుకుంటా అని చెప్పిన బడే నాగజ్యోతి ముచ్చట్లు



ఎటుపోయాయని, వాజేడులో ఇల్లు కట్టుకుంటున్న బడే నాగజ్యోతి పదవిలో ఉన్నప్పుడు ఎంతమందికి ఇండ్లు కట్టించారో చెప్పాలని ప%ళి%ఆయం అనిత ప్రశ్నించారు.బడే నాగజ్యోతి జడ్పీ చైర్మన్ గా ఉన్నప్పుడు ఎందరి కుటుంబాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం నుండి సాయం చేశారో నియోజకవర్గ ప్రజలకు తెలపాలని డిమాండ్ చేశారు. ఒక ఆదివాసీ బిడ్డ అయిన సీతక్కపై దోరా లక్ష్మణ్ ఎన్ని కుట్రలు చేసినా వ్యర్థం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీని, మంత్రి సీతక్కని విమర్శ చేసే అర్హత బడే నాగజ్యోతికి లేదని పాయం అనిత అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన దగ్గర నుండి ములుగు నియోజకవర్గంలో ఆదివాసీ ఆడబిడ్డ, జన శ్రామికురాలు మంత్రి సీతక్క చొరవతో అభివృద్ధిలో ఎక్కడ కూడా తగ్గకుండా ప్రతి గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి వెలుగులు వస్తున్నాయని అనారు. వాటిని చూసి ఓర్వలేక కేవలం ఓట్ల కోసం బడే నాగజ్యోతి రాజకీయం చేయడం తగదన్నారు. ప్రకృతి విపత్తుతో కురిసిన వర్షాల కారణంగా పంట నష్టం జరిగిన రైతన్నలకు గాను 5 కోట్ల రూపాయలు మంజూరు చేసిన్దన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి పోయిందన్నారు. మంత్రి సీతక్క చొరవతో ప్రతి గ్రామ గ్రామాన, వాడ వాడన రోడ్లు వేసిన ఘనత ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, ఆసియా ఖండంలోనే ప్రసిద్ధి గాంచిన రెండవ కుంబ మేళ మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరకు శాశ్వతంగా ఉండేందుకు 150 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించిన ఘనత మంత్రి సీతక్క అన్నారు. మల్లంపల్లి మండలంకు ప్రతిపక్ష నాయకులు, దివంగత నేత, మాజీ జడ్పీ చైర్మన్ జగదీశన్న పేరు పెట్టించిన ప్రజా నాయకురాలు సీతక్క అన్నారు. ములుగులో మెడికల్ కాలేజ్ కి స్థల సేకరణ, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరి, ములుగు జిల్లా కేంద్రం లో అత్యాధునికతతో బస్ స్టాండ్ నిర్మాణం, ఏటూరునాగారంకు బస్ డిపో, ఫైర్ స్టేషన్, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజల ఆదరణ పెరుగుతుంది అనే అక్కసుతో ఇలా ఓట్ల కోసం రాజకీయం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం పాయం అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ మహిళా నాయకురాళ్లు, నాయకులు పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

**ప్రమాదాల నివారణకై మిషన్ ట్రిబుల్ ఆర్ కార్యక్రమం ద్వారా అవగాహన సదస్సు..**

**ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

**నల్లగొండ, ఆగస్టు,23 (అక్షర కలం)**

రోడ్డు ప్రమాదాల నివారణకు మిషన్ త్రిబుల్ ఆర్ (రోడ్డు సేఫ్టీ,రోడ్డు రూల్స్,రోడ్డు రెస్పాన్సుబులిటీ) కార్యక్రమం ద్వారా నార్కట్ పల్లిలో మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి గారు




మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా,రోడ్డు నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని అన్నారు. నార్కట్ పల్లి ఫ్లైఓవర్ బ్రిడ్జి , కామినేని హాస్పిటల్, ఏపీ లింగోటం, గోపాలయపల్లి ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగు ప్రదేశాలు గుర్తించి సంబంధిత అధికారుల సమన్వయంతో



జీబ్రా క్రాసింగ్, రంబుల్ స్టిక్స్,సెంట్రల్ లైటింగ్, కాన్వేజ్ సేఫ్టీ మిర్రర్ లాంటి తగు నియత్రణ చర్యలు తీసుకోవడం జరిగిందనీ తెలిపారు.ప్రమాదాలు ఎక్కువగా అతివేగం నడుపుట,హెల్మెట్, సీట్ బెల్ట్, మద్యం సేవించే వాహనాలు నడుపుతూ అనేక ప్రమాదాలకు గురి అవుతున్నారని అన్నారు.వాహనాలు నడిపే సమయంలో తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడి కుటుంబ సభ్యులను దృష్టిలో వుంచుకొని వాహనాలను నడుపుతూ సురక్షితంగా గమ్యస్థానం చేరుకోవాలని అన్నారు. వాహనదారులు వాహన వేగం నిర్ణీత వేగం తగ్గించి నడపడం వల్ల ప్రమాదాలు తగ్గుతాయని అన్నారు.ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ వాహనాలకు సంబంధించిన అన్ని సరైన పత్రాలు తమ వెంట ఉంచుకోవాలి అన్నారు.మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణకు కావలసిన తగు చూచనల పైన గ్రామ ప్రజలు తమ దృష్టికి తీసుకొస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రమాదాల నివారణకు విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు ప్రమాదాలకు గల కారణాలు నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ప్రమాదాల జరిగినప్పుడు తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి సిఐ నాగరాజు,నార్కట్ పల్లి ఎస్సై క్రాంతి, డి.టి.ఆర్బి ఇంచార్జ్ రిటైర్డ్ సీఐ అంజయ్య, గ్రామ ప్రజలు విద్యార్థులు ఆటో డ్రైవర్లు,లారీ డ్రైవర్లు ఇతరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ ఫార్మర్లు లో రాగి దొంగిలించి అమ్ముతున్న 6 గురు వ్యక్తులు అరెస్టు



**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రఘు నాథ పాలెం మండలం మరియు అర్బన్ పోలీసు స్టేషన్ లో పలు దొంగతనాల్లో నిందితులుగా ఉన్న ఆరు గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులురైతుల పంట పొలాల్లో ట్రాన్స్ ఫార్మర్లను దొంగిలించి అందులో ఉన్న కాపర్ ని తీసి అమ్ముతున్న ఈ ముఠా సభ్యులువారి వద్ద నుండి 100 కేజీల రాగి, 20, 000 %తీబజూవవం% స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లుగా తెలిపారు ,కార్యక్రమంలో రఘు నాథ పాలెం సీఐ ఉస్మాన్ షరీఫ్ ఎస్సై %ఛ్ఖితీవంష్ట్ర%, ఎసై తేజేశ్వర్ రెడ్డి సిబ్బంది రాజు, సంజీవ్ పాల్గొన్నారు

# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

**ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ**

**ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బిఆర్ఎస్**

**హైదరాబాద్,**

సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఆలని కూడా బిఆర్ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీ–సుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటు–న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్‌లో గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు– తెలుస్తున్నది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీ–సులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.

# ఆదిలాబాద్ జిల్లా అతలాకుతలం

**సముద్రాన్ని తలపిస్తున్న జిల్లా కేంద్రం**

**ఇళ్లలోకకి నీరు చేరడంతో జనం యాతన**

**ఆదిలాబాద్,**

భారీ వర్షలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అల్లకల్లోలం అయిపోయింది. ఎప్పుడూ లేని వాన.. ఎన్నడూ చూడని వరద.. జిల్లాను ముంచేసింది. రోడ్లపై నదులు ప్రవహిస్తున్నాయి. ఊర్లన్నీ చెరువుల్లా మారిపోయాయి. ఇళ్లలోకి వరద నీరు చేరుకుని ఇంట్లో ఫర్నీచర్, కూరగాయలు, బియ్యం, బట్టలూ.. ఇలా అన్నీ నీళ్ల పాలయ్యాయి. ఇంటా బయట మోకాలి ఎత్తు నీళ్లు చేరుకోవడంతో ఏం చేయాలో.. ఎటుపోవాలో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు అదిలాబాద్ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఆదివారం రాత్రి నుంచి కురుస్తున్న కుండపోత వర్షానికి సోమవారం జిల్లా కేంద్రం సముద్రాన్ని తలపిస్తోంది. పట్టణంలో కాలనీలన్నీ జలమయం అయ్యాయి. పట్టణంలోని దోబి కాలనిలో ఇండ్లలోకి భారీగా చేరిన వరదనీరు చేరుకుంది. వరదనీటిలో పర్నిచర్, తిండిగింజలు అన్నీ మునిగి పోయాయి. దీంతో నిత్యావసర వస్తువులకు ఇబ్బందులు పడుతున్నారు ప్రజలు. ఆహార పదార్థాలు వరద నీటిలో కూరుకుపోవడంతో ఆకలికి అలమటిస్తున్నారు. అదుకోవాలని అధికారులను కోరుతున్నారు. మరోవైపు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలకు వాగులు, వంకలూ పొంగి పొర్లుతున్నాయి. ఉట్నూర్ మండల కేంద్రంలో ఎడతెరిప లేకుండా కురుస్తున్న వర్షాని శంభు మత్తడిగూడ ప్రాజెక్టు పొంగి ప్రవహిస్తోంది. రాకపోకలన్నీ నిలిచిపోయాయి.

# అల్పపీడన ప్రభావంతో భారీ వర్షాలు

**వాయుగుండంగా మారనున్నట్లు వెల్లడి**

**మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్**

**హైదరాబాద్,**

):అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. తెలంగాణకు మూడు రోజులు రెయిన్ అలర్ట్ జారీ చేసింది భారత వాతావరణ శాఖ. ప్రస్తుతం వాయువ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం, రుతుపవన ద్రోణి, ఉపరితల ఆవర్తనం కారణంగా వచ్చే మూడు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. భారీ నుంచి అతి భారీ, అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మూడు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది ఐఎండీ. భద్రాద్రి, మహబూబాబాద్ ,ములుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉండటంతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, హన్మకొండ, కామారెడ్డి, ఖమ్మం, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మెదక్, నిర్మల్, సంగారెడ్డి, సూర్యాపేట, వికారాబాద్, వరంగల్ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులు అన్ని జిల్లాలలో అక్కడక్కడ వీచే అవకాశం ఉంది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

స్పోర్ట్స్



# రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడు


## జట్టుకు ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టత ఉంది

### భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్

టీం ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ టీ20, టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు. దీని కారణంగా, అతను ఇకపై ఒకే ఫార్మాట్‌లో, అంటే వన్డేలో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ ఫార్మాట్ కెప్టెన్సీ కూడా అతనికి దగ్గరగా ఉంది. కానీ ప్రస్తుతం, రోహిత్ వన్డే క్రికెట్ నుండి రిటైర్ కావాల్సి వస్తుందని నివేదికలు వస్తున్నాయి. దాంతో వన్డేల్లో కూడా కొత్త కెప్టెన్ అన్వేషణలో బీసీసీఐ పడింది. శ్రేయస్ అయ్యర్‌ను వన్డే కెప్టెన్ అంటూ పేర్కొంటున్నారు. ఈ చర్చ సందర్భంగా, భారత లెజెండ్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై పెద్ద ప్రకటన చేశాడు. దీని కారణంగా, ఇప్పుడు రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ వరకు కొనసాగుతారని చర్చ జరుగుతోంది. నిజానికి, ఈ లెజెండ్ మరెవరో కాదు, భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్. రోహిత్ శర్మతో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని రాహుల్ ద్రవిడ్ పంచుకున్నారు. ఆర్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ, 'ఇది నిజంగా చాలా బాగుంది. అన్నింటికంటే ముందు, రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడని నేను ఎప్పుడూ భావించాను. మొదటి రోజు నుండి, జట్టును ఎలా నడపాలి మరియు అతనికి ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టంగా ఉంది. కెప్టెన్ మరియు కోచ్ మధ్య ఏదైనా సంబంధంలో, ముఖ్యంగా నేను కోచ్ చేసే విధానంలో ఇది చాలా ముఖ్యం.జట్టు కెప్టెన్‌దేనని మరియు అతని మార్గంలో నడపబడాలని రాహుల్ ద్రవిడ్ నమ్ముతాడు. అతను ఇలా అన్నాడు, "జట్టు కెప్టెన్‌దేనని నేను ఎప్పుడూ నమ్ముతాను. నేను ఒక ఆటగాడిని మరియు కెప్టెన్‌ని కూడా కానీ కెప్టెన్ అతను వెళ్లాలనుకునే దిశలో నడిపించాలి. మీరు అతనికి మద్దతు ఇవ్వాలి మరియు ఇందులో అతనికి సహాయం చేయాలి."రోహిత్ 2007లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేసి 2021లో రెగ్యులర్ కెప్టెన్ అయ్యాడు. రోహిత్ తన అనుభవం నుండి చాలా ప్రయోజనం పొందాడని ద్రవిడ్ నమ్ముతాడు. ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడానికి కెప్టెన్‌కు మీరు సహాయం చేయాలి. కానీ రోహిత్ విషయంలో, అతను జట్టు నుండి ఏమి కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని



కోరుకుంటున్నాడో, అతను ఎలా నిర్వహించాలను కుంటున్నాడో అతనికి చాలా స్పష్టంగా ఉందని నేను భావించాను. "అతనికి సంవత్సరాల అనుభవం ఉంది మరియు అది సహాయపడింది" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు. ఇంతలో, రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతున్న వైపు ఏమిటంటే, ఏక్తా ఖచ్చితంగా వన్డే కెప్టెన్‌గా ఉంటాడు. సెలెక్టర్లు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తారు.2021 చివరిలో రాహుల్ ద్రవిడ్ భారత జట్టుకు ప్రధాన కోచ్ అయ్యాడు. ఆ సమయంలో, రోహిత్ శర్మకు వన్డే మరియు టి 20 జట్ల కెప్టెన్సీ కూడా ఇవ్వబడింది. కొన్ని నెలల తర్వాత, రోహిత్ టెస్ట్ జట్టుకు కూడా కెప్టెన్ అయ్యాడు. రాహుల్ ద్రవిడ్ మరియు రోహిత్ శర్మ జంట 2024లో 11 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఐసిసి ట్రోఫీని తెచ్చిపెట్టింది. భారతదేశం దక్షిణాఫ్రికాను ఓడించి టి 20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ప్రపంచ కప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగిసింది.



# పాక్‌తో ఆడితే తప్పేంటి..?

## అభిమానులపై సునీల్ గవాస్కర్ ఆగ్రహం

ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌పై ఆటగాళ్లను విమర్శిస్తున్న వారిపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా స్పందించారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో జరగనుంది. భారత్ తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో, ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో ఆడనుంది. గవాస్కర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆటగాళ్లను ఎందుకు విమర్శించాలి లేదా వ్యాఖ్యలు చేయాలి? ఆటగాళ్లు బీసీసీఐతో ఒప్పందం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తారు. అన్నీ వారి చేతిలోనే ఉన్నాయి," అని అన్నారు. ఆటగాళ్లు ఈ విషయంలో నిస్సహాయంగా ఉన్నారని, వారు ఆసియా కప్ కోసం ఎంపికైనందున, ప్రభుత్వం ఆడమని చెబితే ఆడతారని, లేకపోతే బీసీసీఐ సూచనల మేరకు వ్యవహరిస్తారని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లపై ఇటీవల జరిగిన భారత్-పాకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాల తీవ్రత వల్ల వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో, గవాస్కర్ ఆటగాళ్లను రక్షిస్తూ, వారు కేవలం బీసీసీఐ, ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తారని, వారిపై విమర్శలు సరికాదని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విభజించబడ్డాయి, భారత్ మరియు పాకిస్థాన్




ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉండగా.. అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, హాంకాంగ్ జట్లు గ్రూప్ 'బి'లో ఉన్నాయి. గ్రూప్ దశ అనంతరం రెండు గ్రూపుల్లోనూ టాప్ 2లో నిలిచిన నాలుగు జట్లు సూపర్ 4కు చేరుకుంటాయి. ఇక సూపర్ 4లో ప్రతి జట్టు కూడా మిగిలిన 3



జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు ఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న జరుగుంది.అన్నీ అనుకున్నట్లు జరిగితే భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య హ్యాట్రిక్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో ఒక మ్యాచ్ జరగనుంది. సూపర్ 4కు భారత్, పాకిస్తాన్ క్వాలిఫై అయితే అక్కడ మరోసారి ఇరు జట్లు తలపడనున్నాయి. ఇక ఫైనల్స్ కు చేరితే.. మరోసారి టైటిల్ పోరు మ్యాచ్‌లోనూ భారత్,పాక్ సమరం జరిగే అవకాశం ఉంటుంది.



# బెంగళూరు మ్యాచ్?లన్నీ బదలాయింపు

2025 మహిళల వన్డే వరల్డ్?కప్ 2025 రీ షెడ్యూల్?ను ఐసీసీ తాజాగా ప్రకటించింది. ఈ టోర్నీకి భారత్- శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. సెప్టెంబర్ 30న ప్రారంభమైన టోర్నీ నవంబర్ 02న ముగుస్తుంది. అయితే ముందుగా ప్రకటించి షెడ్యూల్ ప్రకారం బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో 5 మ్యాచ్?లు జరగాల్సి ఉంది. భద్రకా కారణాల వల్ల చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్?లను ఐసీసీ ఇప్పటికే రద్దు చేసింది. ఈ మ్యాచ్?లనే ఐసీసీ రీ షెడ్యూల్ చేసి, శుక్రవారం ప్రకటించింది. భారత్? జట్టు బెంగళూరులో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇందులో టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్, ఓ లీగ్ మ్యాచ్ ఉన్నాయి. అలాగే



నాకౌట్ సెమీ ఫైనల్ మ్యాచ్?లు ఉన్నాయి. అలాగే పాకిస్థాన్ జట్టు ఫైనల్‌కు చేరుకోకపోతే, ఫైనల్ మ్యాచ్ కూడా బెంగళూరులోనే జరగాల్సి ఉంది. తాజాగా ఈ మ్యాచ్?లు అక్కడ నుంచి





షిఫ్ట్ అయ్యాయి. బెంగళూరు మ్యాచ్?లను నవీ ముంబయిలోని డీవై పాటిల్ స్టేడియానికి షిఫ్ట్ చేస్తున్నట్లు ఐసీసీ తాజాగా ప్రకటన చేసింది. అయితే మ్యాచ్ తేదీలు, తలపడాల్సిన ప్రత్యర్థులు అన్ని అలాగే ఉంటాయి. వేదిక మాత్రమే మారుతుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగాల్సిన టీమ్‌ఇండియా మ్యాచ్‌లు, నవీ ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరుగుతాయి. ఒకవేళ పాకిస్థాన్ ఫైనల్?కు చేరుకుంటే, ఆ మ్యాచ్? శ్రీలంకలో జరుగుతుంది. లేదంటే ఫైనల్ మ్యాచ్?కు కూడా డివై పాటిల్ ఆతిథ్యం ఇస్తుంది.

# ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన టూరిస్ట్ ప్లేస్‌లు ఇవే..

## ఏ కొంచెం తేడా కొట్టినా ప్రాణాలు పాతాళానికే!

**అక్కడ.. ఊపిరి బిగబట్టేంత ఉత్కంఠ. రక్తం గడ్డకట్టుకుపోయేంత చలి. ఒంటికి చెమటలు పట్టేంత భయం. ఒక్క అడుగు తప్పినా పాతాళానికే ప్రయాణం. చిన్న అంచనా తారుమారైనా ప్రాణాలు గాల్లోనే. అయినా సరే అక్కడికే ప్రయాణిస్తామంటున్నారు సాహస యాత్రికులు. అంతేనా, డేంజర్ బెల్స్ తమకు సంగీతంలా వినిపిస్తాయంటున్నారు. అత్యంత ప్రమాదకర ప్రదేశాలకు యాత్రలు చేయడం ప్రపంచ వ్యాప్తంగా ఓ ట్రెండ్. ఇటీవల, టైటానిక్ షిప్ శిథిలాలను చూసేందుకు వెళ్లిన ఐదుగురు బిలియనీర్లు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అలాంటి భీతిగొలిపే సాహస యాత్రలు ఏం ఉన్నాయో తెలుసుకుందాం. వర్చువల్‌గా అక్కడికి వెళ్లొద్దాం.**







### సముద్రాలతో ఢీ

సముద్రంలోని పెద్ద పెద్ద అలల మధ్య ప్రయాణమే భయానకంగా అనిపిస్తుంది. కానీ సాహస యాత్రికులకు అదీ చప్పగానే ఉంటుంది. అందుకే అట్లాంటిక్, పసిఫిక్ మహా సముద్రాలు కలిసే చోట.. విపరీతమైన ఒత్తిడి ఉండే ప్రాంతంలో కోరికోరి ప్రయాణిస్తున్నారు. రెండు మహాసముద్రాల నీళ్లు ఢీ కొట్టుకొని అంతెత్తున అలలు ఎగసిపడుతుంటాయి. ప్రచండమైన గాలుల తీవ్రతకు భారీ నౌకలు కూడా అతలాకుతలం అవుతుంటాయి. నీటి ప్రవాహవేగం ఊహకందనంత ఉధృతంగా ఉంటుంది. అందుకే, ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన నీటి ప్రవాహంగా దీనికి పేరుంది. ఒక సముద్రపు నీరు వేడిగా, మరో సముద్రపు నీరు చల్లగా ఉండటం వల్ల అప్పుడప్పుడూ తుపానులూ ఏర్పడుతుంటాయి. ద డ్రేక్ పాసేజ్‌గా పిలిచే ఈ దారి 800 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. దీని గుండా ప్రయాణించేందుకు రెండు రోజులు పడుతుంది. ఈ దారి గుండా వెళ్లిన ప్రతి నలుగురిలో ఒకరు భీతావహమైన సముద్ర వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటారు. అయినా సరే అంటార్కిటిక్ మంచు ఖండాన్ని చూడాలనుకునే యాత్రికులు ఈ సాహసయాత్రను ఏరికోరి ఎంచుకుంటున్నారు.

### మొసళ్ల సరస్సు

అంతెత్తున కొండ మీది నుంచి తాడుతో కిందకి దూకే బంగీ జంప్ గురించి వినే ఉంటారు. మామూలుగా ఎవరికైనా అలాంటివి చూస్తేనే గుండె గతుక్కుమంటుంది. 'ఊరికే అలా విసిరేసినట్టు గాలిలో ఎగిరితే, మజా ఏం ఉండదు బాస్' అంటారు సాహసికులు. అలాంటి వాళ్ల కోసం మరో అత్యంత సాహసభరిత కార్యక్రమం ఉంది. భూమికి వేల అడుగుల ఎత్తులో ఉండే కొండ మీది నుంచి మొసళ్లతో నిండిన కొలను పైకి బంగీ జంప్ చేయడం అన్నమాట. అంటే, అంత ఎత్తునుంచి విసురుగా ఆ మొసళ్లు ఉండే కొలను మీదకి దూకి మళ్లీ వెనక్కి వస్తారన్నమాట. ఈ తరహా అనుభవం కోసం జాంబియా జింబాబ్వే దేశాల మధ్య ఉండే విక్టోరియా జలపాతాలకు వెళ్తారు సాహసయాత్రికులు. 365 అడుగులకు పైగా ఎత్తు నుంచి అక్కడి జాంబెజి నదిలోకి బంగీ జంప్ చేస్తారు. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన బంగీ జంపుల్లో ఇదొకటి. ఇక ఇక్కడి నదినిండా మొసళ్లే. నది అంచుల దాకా తాడు వెళుతుంది. ఇటీవల ఒకామె అలా దూకినప్పుడు తాడు తెగి నదిలో పడిపోయింది. నీళ్లలో ఉన్న మొసళ్లనూ చూసింది. కానీ ఈత రావడంతో బతికి బట్టకట్టింది. అయినా సరే, బంగీ జంప్ చేసేవారి సంఖ్య ఏమాత్రం తగ్గడం లేదు.





### అగ్ని పర్వతాల అంచులకు

అగ్ని పర్వతం బద్దలైతే.. అందులో నుంచి నిప్పు కణికలు ఎగజిమ్మి నేల మీద ప్రవహిస్తుంటే.. దరిదాపుల్లోకి వెళ్లాలన్నా వెన్నులో వణుకుపుట్టడం ఖాయం. కానీ, 'అబ్బే మాకలాంటివేవీ లేవుఅలా ప్రవహించే లావా మీద పనీర్ గ్రిల్ చేసుకుంటాం' అనడమే కాదు, చేసి చూపిస్తున్నారు కూడా ఎక్స్‌ట్రీమ్ టూరిస్టులు. ఫిలిప్పీన్స్‌లోని లుజాన్ ద్వీపంలో ఎప్పటికప్పుడు చిన్న చిన్న అగ్నిపర్వతాలు బద్దలవుతూనే ఉంటాయి. అయితే వీటిని దగ్గరి నుంచి చూసేందుకు వందల సంఖ్యలో పర్యాటకులు ఈ ప్రాంతానికి వస్తున్నారు. అత్యంత ప్రమాదకరం అని తెలిసినా సరే.. జనం ఇలాంటి చోట్లకి వెళ్లడానికి కారణం చిత్రమైన అనుభవాలకు గురైనప్పుడు మెదడు అడ్రినలిన్ అనే హార్మోన్‌ని విడుదల చేయడమే. దీనివల్ల మనసు ఆనందానుభూతిని పొందుతుంది. అందుకే ఈ టూరిజాన్ని 'అడ్రినలిన్ టూరిజం' అనీ పిలుస్తున్నారు.

### టొర్నడోల వెంట పడుతూ

నేలనూ, నింగినీ ఏకం చేసే.. సుడిగాలులు టొర్నడోలు. వాటి వెంటా పడుతున్నారు కొందరు సాహసికులు. టొర్నడోలకు పెట్టింది పేరైన అమెరికాలో ఈ తరహా టూర్లు భారీగా సాగుతున్నాయి. టొర్నడో చేజింగ్, స్టార్మ్ చేజింగ్ పేరిట ఏప్రిల్, మే, జూన్ నెలల్లో ఈ యాత్రలను ఏర్పాటు చేస్తున్నాయి కొన్ని కంపెనీలు. ఇందులో వాతావరణ పరిస్థితులను అంచనా వేసే నిపుణులు ఉంటారు. టొర్నడోలు ఎక్కడెక్కడ ఏర్పడుతున్నాయి, ఎంత దగ్గరికి వెళ్లచ్చు.. అనేది అంచనా వేస్తూ అత్యంత సమీపం నుంచి ఆ అతిపెద్ద సుడిగాలుల్ని చూపిస్తారు. ఇందుకోసం వారం రోజుల పాటు నాలుగైదు వేల కిలోమీటర్ల ప్రయాణం చేస్తారు. టూర్ల ఖరీదూ లక్షల్లోనే ఉంటుంది. ఒక వేళ టొర్నడోల్లో పడి కొట్టుకుపోయినా, దెబ్బలు తగిలినా కుటుంబానికి ఇబ్బంది లేకుండా ఎనభైలక్షల దాకా ఇన్సూరెన్సు చేస్తుంది కంపెనీ.

### ఏడాదికి 300 మరణాలు

'ప్రమాదాలు జరిగే స్థలం' అని రాసున్న బోర్డు కనిపిస్తేనే క్లచ్ మీద కాలు బ్రేక్ మీద వేస్తాం. కానీ సాహస యాత్రికులు ఇందుకు భిన్నం. చేస్తే గీస్తే ప్రమాదకర రోడ్డులోనే ప్రయాణం చేయాలంటారు. అలాంటి ఓ రక్త మార్గం.. బొలీవియాలో ఉంది. ఈ దేశ రాజధాని లాపాజ్, కొరాయికో పట్టణాల మధ్య 70 కిలోమీటర్ల రహదారిని 'ద డెత్ రోడ్'గా పిలుస్తారు. లోతైన లోయలు, ఎత్తయిన కొండలు, దోవ కనిపించనివ్వని మబ్బులు, ఇరుకు దారులు, అనూహ్యమైన మలుపులు.. ఈ దారిలో ఏడాదికి మూడు వందల మంది దాకా చనిపోయేవారట గతంలో. ఇందులో అంత ప్రమాదం ఏమిటో చూద్దామని వెళ్తున్నారు సాహస యాత్రికులు. ఇటీవల కొన్ని భద్రతా పరమైన ఏర్పాట్లు చేయడం, పరిమితి మేరకే వాహనాలను అనుమతించడం, ఈ ఊళ్ల మధ్య మరో రోడ్డును కూడా వేయడం వల్ల మరణాల సంఖ్య కాస్త తగ్గింది కానీ, ఈ అనుభవాన్ని రుచి చూడాల్సిందే అనుకునేవాళ్లు మాత్రం తగ్గేదేలే అంటున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# సస్పెన్స్ థ్రిల్లర్‌గా త్రిశెంకినీ

రంజిత్‌కుమార్ నటిస్తూ స్వీయ దర్శకత్వం వహించిన చిత్రం 'త్రిశెంకినీ'. పలువురు నూతన తారలు ఇందులో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎన్ బిక్కునాథ్ నాయక్ నిర్మాత. ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం శుక్రవారం హైదరాబాద్‌లో జరిగింది. ప్రముఖ హాస్యనటుడు బాబూమోహన్ టైటిల్‌ని లాంచ్ చేసి, చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు అందించారు. ఓ సరికొత్త సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఇదని నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ చెప్పారు. చిరంజీవి పుట్టినరోజున మా సినిమా టైటిల్ లాంచ్ జరగడం చాలా ఆనందంగా ఉందని దర్శకుడు రంజిత్‌కుమార్ అన్నారు. అతిథిగా విచ్చేసిన మరో అతిథి డా.రాజేంద్ర కూడా మాట్లాడారు. త్వరలో విడుదల కానున్న ఈ చిత్రానికి కెమెరా, ఎడిటింగ్, వీఎఫ్ఎక్స్: విశ్వక్ స్టూడియో, సంగీతం: వీఆర్‌కే, నిర్మాణం: ఎన్.బి.జె.ప్రొడక్షన్స్.





# ఏ రీల్ లైఫ్ స్టోరీ..

గురుచరణ్ నేతి, జుహీ భట్, అమిషి రాఘవ్ ప్రధాన పాత్రధారులుగా రూపొందుతున్న మ్యూజికల్ లవ్ ఎంటైర్టైనర్ 'మిస్టర్ రోమియో'. 'ఏ రీల్ లైఫ్ స్టోరీ' అనేది ఉపశీర్షిక. మనోజ్‌కుమార్ కటోకర్ దర్శకుడు. నేతి శ్యామ్‌సుందర్ నిర్మాత. నిర్మాణం పూర్తి కావొచ్చిన ఈ చిత్రం త్వరలో విడుదల కానుంది. ఈ సందర్భంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన నటి శ్రియా శరణ్ టీజర్‌ని ఆవిష్కరించి చిత్రయూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. దర్శకుడు కరుణకుమార్ మరో అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు ఆల్ ది బెస్ట్ చెప్పారు. సినిమా ఆల్మోస్ట్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నదని, మరో నెలలో విడుదల చేస్తామని, యువతరానికి నచ్చే సినిమా ఇదని దర్శకుడు మనోజ్‌కుమార్ తెలిపారు. ఎస్.కె.ఖాదర్, నవనీత్ బన్సాలి, కుల్దీప్ రాజ్ పోషిస్తున్న ఈ చిత్రానికి కథనం, మాటలు: చైతన్య గరికిన, కెమెరా: చందు సి.ఎస్.ఆర్, సంగీతం: ప్రజ్వల్ క్రిష్.



# డ్యూడ్ సంగీత ప్రయాణం

క్రేజీ యువజంట ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు నటిస్తున్న పాన్ ఇండియా యూత్‌ఫుల్ ఎంటైర్టైనర్ 'డ్యూడ్'. శరత్‌కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. కీర్తిశ్వరన్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మక మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. దీపావళి కానుకగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రం విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈ సినిమాలోని తొలి పాటను ఈ నెల 28న విడుదల చేయనున్నట్టు మేకర్స్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. 'బూమ్ బూమ్' అంటూ సాగే ఈ పాట ఎనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ప్రదీప్ రంగనాథన్, మమితా బైజు ట్రెండీ, ట్కాస్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. హృదు హరూన్, ద్రవిడ్ సెల్వం తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: నికేత్ బొమ్మి, సంగీతం: సాయి అభ్యంకర్.

# సుస్వరాల సుందరకాండ

నారా రోహిత్ 20వ సినిమాగా తెరకెక్కిన చిత్రం 'సుందరకాండ'. వృతి వాఘాని, శ్రీదేవి విజయ్‌కుమార్ కథానాయికలు. వెంకటేశ్ నిమ్మలపూడి దర్శకుడు. సంతోష్ చిన్నపోల్ల, గౌతమ్‌రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మాతలు. ఈ నెల 27న సినిమా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఈ సినిమా నుంచి 'డియర్ ఐరా..' అంటూ సాగే పాటను విడుదల చేశారు. శ్రీహర్ష ఈమని రాసిన ఈ ప్రేమ గీతాన్ని లియోన్ జేమ్స్ స్వరపరచి, కీర్తన వైద్యనాథన్‌తో కలిసి ఆలపించారు. నరేశ్ విజయకృష్ణ, వాసుకి ఆనంద్, సత్య, అజయ్ తదితరులు ఇతర పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: ప్రదీప్ ఎం.వర్మ, నిర్మాణం: సందీప్ పిక్చర్ ప్యాలెస్.





# లెజెండ్స్ ఎప్పుడూ అలసిపోరు

ఈ పోటీ ప్రపంచంలో కల్మషమెరుగని మనుషులు చాలా అరుదు. ఏపాటికీ అంతమ లక్ష్యం అందుకునేందుకు ఆరాటమే తప్ప, సాటి వారి క్షేమాన్ని కాక్షించే మనసులు ఎక్కడో కానీ ఉండవ్. కానీ.. అనారోగ్యం నుంచి బయటపడ్డ మమ్ముట్టి గురించి మలయాళ పరిశ్రమ స్పందిస్తున్న తీరు చూస్తే, బోల్డన్ని మంచి మనసులు ఇంకా ఈ భూమ్మీద ఉన్నాయనిపిస్తుంది. ఇటీవల మమ్ముట్టి అనారోగ్యానికి గురయ్యారు. ఈ విషయంపై సోషల్ మీడియాలో రకరకాల కథనాలు వెలువడ్డాయి. దాంతో మోహన్‌లాల్ శబరిమల వెళ్లి, తమ మిత్రుడు వెంటనే కోలుకోవాలంటూ అయ్యప్పను ప్రార్థించి, పూజలు జరిపారు. ఆయన ఆరోగ్యం విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ అభిమానుల్లో ధైర్యాన్ని కూడా నింపారు. ఇదిలావుంటే.. ప్రస్తుతం మమ్ముట్టి కోలుకుంటున్నారు. ఆయన ఆరోగ్యం పూర్తిగా కుదుటపడిందనేది లేటెస్ట్ న్యూస్. త్వరలో ఆయన షూటింగ్‌లో కూడా పాల్గొనబోతున్నట్టు మలయాళ మీడియా పేర్కొంది. ఇదే విషయాన్ని మోహన్‌లాల్ కూడా ప్రపంచానికి పరోక్షంగా తెలియజేశారు.

## ప్రజా పాలన అంటే ఇదేనా ? :- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నకిరేకల్ నియోజకవర్గం ఆగస్టు 23 : అక్షర కలం (ప్రతినిధి)

నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నివాసంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో ప్రజలు రోజురోజుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీజనల్ వ్యాధులు విపరీతంగా వ్యాపిస్తున్నా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం చేతులు ముడుచుకు కూర్చుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు శానిటేషన్‌పై ప్రత్యేక శ్రద్ధ చూపించి, ప్రతి పట్టణంలో, ప్రతి గ్రామంలో చెత్తను తరలించే వాహనాలు, డ్రైనేజీ శుభ్రపరిచే సిబ్బంది, మరియు దోమల నివారణకు స్ప్రేలు, మందులు అందుబాటులో ఉంచేవాలమని ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చిందని కేసీఆర్ హయాంలో శానిటేషన్ కోసం ప్రత్యేక నిధులు కేటాయించారని అన్నారు. కానీ నేడు రాష్ట్రంలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి వనరులు కలుషితమవడంతో చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు జలుబు, జ్వరం, చర్మవ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారని ఆసుపత్రుల్లో పరిస్థితి అయితే మరింత దారుణంగా ఉందని, ఇది కేవలం ప్రభుత్వ అసమర్థ పాలనకు నిదర్శనం.అని ఇదేనా ప్రజా పాలన..? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం..? అంటూ ఘాటుగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని బిఆర్ఎస్ నాయకుల పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి : బీమ్ సింగ్...



నాంపల్లి: (అక్షర కలం )

నాంపల్లి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఇంటర్ బోర్డు అధికారి , నల్గొండ జిల్లా పరిశీలకులు భీమ్ సింగ్ అన్నారు. శనివారం నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులతో ముఖాముఖిగా చర్చించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు ఇంటర్ బోర్డు కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించారని పేర్కొన్నారు. కళాశాలకు కావలసిన నిధులను మంజూరు చేశారన్నారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో నీట్, ఎప్ సెట్, క్లాట్ తరగతులను ప్రారంభించారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు... కళాశాల సమయానికి అనుకూలంగా విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఆర్టీసీ అధికారులను కోరనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలో 100 కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఇందులో నాంపల్లి ప్రభుత్వ కళాశాలను కూడా తప్పకుండా చేర్చుతామన్నారు. అనంతరం విద్యార్థులకు క్రీడా పరికరాలను పంపిణీ చేశారు.. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం ఆయనను ఘనంగా సన్మానించారు.. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు అధ్యాపకులు రజనీకాంత్, శ్రీనివాస్, ముత్యాలు, సైదయ్య, బ్రహ్మాచారి ,లోకేష్ , మధుసూదన్ , సృజన్ కుమార్ , రజియా సుల్తానా ,నరసింహ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ జేఏసీ పిలుపు - రాష్ట్ర వ్యాప్తంగా "మార్వాడి గో బ్యాక్"బంద్ ఘన విజయం

హైదరాబాద్: (అక్షర కలం )

ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ పిలుపుతో జరిగిన "మార్వాడి గో బ్యాక్" బంద్ రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైనది.ఆగస్టు 22 ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి తెలంగాణ బంద్ పిలుపునిచ్చిన సందర్భంగా గురువారం రాత్రి కొత్తపల్లి తిరుపతి, వేణుగోపాల్, పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన ఓయూ జేఏసీ నాయకులను, శుక్రవారం విడుదల చేశారు, విడుదలైన ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి, వేణుగోపాల్, పాపారావు లను ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఉస్మానియా విద్యార్థులు ఘన స్వాగతం పలికి,పూలదండలతో సత్కరించారు, అనంతరం ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు ఉమ్మడి పది జిల్లాల్లో గో బ్యాక్ మార్వాడి ఉద్యమం విజయవంతమైనదని తెలిపారు.మార్వాడి వ్యాపార వర్గాలు స్థానికుల ఉపాధి అవకాశాలను హరిస్తున్నాయని, ఆర్థిక వ్యవస్థను ఆధీనంలోకి తీసుకుంటున్నాయని తీవ్రంగా ఖండించారు. ఈ అన్యాయం కొనసాగనివ్వబోమని స్పష్టం చేశారు. విద్యార్థులు,తెలంగాణ ప్రజలు పోరాడితేనే ప్రాంతీయ హక్కులు రక్షించబడతాయని మార్వాడి దోపిడి పైన త్వరలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు,ఈ సందర్భంగా ఓయూ జేఏసీ నాయకులు వేణుగోపాల్, పాపారావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బంద్ విజయవంతం కావడం ఒక చారిత్రక సంఘటనగా పేర్కొంటూ,దీనికి సహకరించిన విద్యార్థి సంఘాలు,నిరుద్యోగ సంఘాలు,కవులు కళాకారులు,మేధావులు, యువజన సంఘాలు,కుల సంఘాలు, తెలంగాణ వ్యాపారుల సంఘాలు, మరియు తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు. చంద్రశేఖర్, దరువు రమేష్, శివాజీ, కుమార్, రమేష్, చరణ్, అరుణ్, శ్రీను, మహేష్, రాజు, రామ్, తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెలు మేకలలో పి. పి. ఆర్. వ్యాధి నిరోధక టీకాలు

### డా జి వి రమేష్, జిల్లా పశు వైద్య మరియు పశు సంవర్ధక అధికారి నల్గొండ జిల్లా.

నల్లగొండ,ఆగస్టు,23 (అక్షర కలం )

గొర్రెలు ,మేకలలో పి పి ఆర్ వ్యాధి నిరోధక టీకాలు ఆగస్టు 26 నుండి సెప్టెంబర్ 10 వరకు అన్ని గ్రామాలలో వేయటానికి ఏర్పాట్లు చేయటం జరిగింది. జిల్లాలోని పశు వైద్య సిబ్బంది 54 బృందాలుగా ఏర్పడి అన్ని గ్రామాల్లో టీకాలు కార్యక్రమం చేపడతారు పి పి ఆర్ వ్యాధి చాలా ప్రాణాంతకమైనది. దీనివలన గొర్రెలు, మేకల్లో మరణాలు సంభవిస్తాయి ముందు జాగ్రత్తగా టీకాలు వేయించుకున్నట్లయితే, జీవాలను వ్యాధి నుండి కాపాడవచ్చు జీవాల పెంపకం దారులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని మీ జీవాలను ఆరోగ్యంగా ఉంచుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం .

**వ్యాధి వ్యాప్తి చెందే విధానం**

గొర్రెలు మరియు మేకలలో మార్బిల్లి వైరస్ వలన పెస్టిడిస్ పెటైటిస్ రూమి నాంట్స్ ( పి. పి. ఆర్. ) అనే అంటు వ్యాధి సోకుతుంది. ఈ వ్యాధి జీవాలకు సరైన గాలి వెలుతురు అందకపోవడం, కలుషితమైన ఆహారం, నీరు తీసుకోవడం ద్వారా మరియు వర్షాల వల్ల వ్యాధి ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. వ్యాధిగ్రస్త జీవాలను కొనుగోలు చేసి మందలో కలపడం ద్వారా ఇతర జీవాలకు ఈ వ్యాధి సోకుతుంది. వ్యాధిగ్రస్త జీవాలు విసర్జించే పేడ మరియు ఇతర స్రావాల ద్వారా ఈ వ్యాధి ఇతర జీవాలకు సోకుతుంది.

**వ్యాధి లక్షణాలు :**

ఈ వ్యాధి సోకిన గొర్రెలు, మేకలలో అధిక జ్వరం రావడం, కంటి నుండి మరియు ముక్కు నుండి నీరు కారడం, నోటిలో పొక్కులు ఏర్పడటం, జిగురుతో కూడిన విరోచనాలు రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. అందుకే దీనిని పారుడు వ్యాధి అని కూడా అంటారు. ఇంకా వ్యాధి ముదిరినప్పుడు ముక్కు నుండి చీము కారడం, నోటిలోని చిగుళ్లపై, నాలుక పై పుండ్లు (అల్సర్స్) రావడం జరుగుతుంది. వ్యాధిగ్రస్త జీవాలలో ఆకలి మందగించి పోవడం, మేత మేయక పోవడం, అధిక విరోచనాలు మరియు దగ్గుతో కూడిన బ్రాంకో నిమోనియా వంటి లక్షణాలతో 5 నుండి 10 రోజులలో మరణాలు సంభవిస్తాయి.

**వ్యాధి నిర్ధారణ :**

చనిపోయిన జీవాల శవ పరీక్ష చేసినపుడు చిన్నప్రేగులు మరియు పెద్ద ప్రేగులలో రక్తపు చారలు (జీబ్రా మార్కింగ్స్ ) కనిపించుట ద్వారా మరియు పైన తెలిపిన శ్వాసకోశ, జీర్ణ వ్యవస్థకు సంబంధించిన లక్షణాల ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చును. వ్యాధిగ్రస్త జీవాల నుండి రక్త నమూనాలను మరియు చనిపోయిన జీవాల నుండి ప్రేగు యొక్క సోషరస కణితులను, ఊపిరితిత్తులు, ప్లీహము వంటి నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించి వ్యాధిని నిర్ధారించవచ్చును.

**వ్యాధి చికిత్స :**

ఈ వ్యాధికి సరైన చికిత్స లేదు. పశు వైద్యశాలని సంప్రదించి చికిత్సను అందించుట ద్వారా వ్యాధిగ్రస్త జీవాలను కాపాడుకొనవచ్చును. పశు వైద్యుని సలహా మేరకు వ్యాధి లక్షణాలను బట్టి యాంటీ బయాటిక్ మందులు మరియు యాంటీ పైరటిక్ మందులు వాడుకోవాలి. నోటి పుండ్లు తగ్గడానికి బోరిక్ ఆసిడ్ కలిపిన గ్లిజరిన్ ను పూయాలి. మేత మేయని జీవాలకు జావ, అంబలి త్రాగించడం చేయాలి.

**వ్యాధి నివారణ:**

పి. పి. ఆర్. వ్యాధి అంటువ్యాధి కావున వ్యాధి సోకిన జీవాలను వెంటనే ఆరోగ్యవంతమైన జీవాల నుండి వేరు చేసి చికిత్స అందించాలి. కొత్తగా కొనుగోలు చేసిన జీవాలను కొన్ని రోజులు వేరుగా ఉంచి వ్యాధి లేదని నిర్ధారించిన తర్వాతనే మందలో కలపాలి. ఈ వ్యాధిని నివారించడానికి వ్యాధి సోకక ముందే పి. పి.ఆర్. టీకాలు వేయించాలి ముఖ్యంగా ఈ వ్యాధి సంవత్సరం వయస్సు లోపు ఉన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది కావున వాటికి తప్పనిసరిగా టీకాలు వేయించాలి. టీకాలను నెలలు ఆపైన వయస్సు ఉన్న గొర్రెలు, మేకలు అన్నింటికి 1 మి.లీ. చొప్పున చర్మం కింద వేయించాలి. తద్వారా పి పి ఆర్ వ్యాధి రాకుండా అరికట్ట వచ్చును.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హత ఉన్న దరఖాస్తులను గుర్తించి వారం రోజుల్లో సమర్పించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, ఆగస్టు, 23 (అక్షర కలం)

జాతీయ కుటుంబ ప్రయోజన పథకంపై శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం కింద దారిద్ర్య రేఖ దిగువనున్న ప్రాథమిక ఆదాయం కలిగిన 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయసున్న కుటుంబ పెద్ద పురుష లేదా మహిళ సహజ లేదా ప్రమాదవశాత్తు మరణించిన సమయంలో ఒకేసారి 20వేల రూపాయల నగదు సహాయాన్ని కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు .కుటుంబంలో ప్రాథమిక సంపాదన దారుడు మరణించిన రెండు సంవత్సరాలు లోపు ఈ సహాయానికి వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.అంత్యోదయ అన్నా భీమా యోజన, జన శ్రీ బీమా యోజన కింద లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. ఈ



పథకం కింద లబ్ధి పొందేందుకు దరఖాస్తులను సంబంధిత తహసిల్దార్ కార్యాలయంలో సమర్పించాలని, దరఖాస్తు తో పాటు, మరణించిన వ్యక్తికి సంబంధించిన మరణ ధ్రువీకరణ పత్రం ,వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు, దారిద్ర్య రేఖకు దిగువనున్నట్లు తెలిపే రేషన్ కార్డు లేదా ధ్రువ పత్రం జత చేయాలని, అదేవిధంగా సహాయం పొందేందుకు దరఖాస్తు చేసిన కుటుంబ సభ్యునికి సంబంధించిన వ్యక్తిగత గుర్తింపు పత్రం, చిరునామా రుజువు,వయస్సు, కుటుంబ సభ్యుని ధ్రువపత్రం ,ఆధార్ లింక్ చేసిన బ్యాంకు ఖాతా లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతా వివరాలతో పాటు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను జత చేసి సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లాకు జాతీయ కుటుంబ ప్రాయోజన పథకం కింద 3500 మందికి లబ్ధి చేకూర్చేందుకు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అందువల్ల జిల్లాలోని అందరూ గ్రామపంచాయతీ కార్యదర్శులు జనవరి ఒకటి, 2024 నుండి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా తక్షణమే ఎంపీడీవోలకు పంపించాలని ఆదేశించారు. ఎంపీడీవోలు పరిశీలనానంతరం జాబితాలను తహసిల్దార్లకు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ స్థాయిలో మున్సిపల్ కమిషనర్లు జాబితాను పంపించాలని చెప్పారు. ఈ పథకం కింద జిల్లాలో అర్హత ఉన్న వారందరూ లబ్ధి పొందే విధంగా ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఏపీఎంలు కృషి చేయాలని ,ప్రత్యేకించి మండల ప్రత్యేక అధికారులు సైతం ఈ విషయంపై సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకొని పర్యవేక్షించాలన్నారు .ఆర్ డి ఓ సబ్ కలెక్టర్ లు వెంటనే వారి పరిధిలోని ఏపీఎంలు ,తహసిల్దారులు, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించాలని చెప్పారు. వచ్చే శనివారం లోపు దరఖాస్తులన్నింటిని తహసిల్దారులు పూర్తి విచారణ నిర్వహించి ఆర్డీవోకు సమర్పించాలని ,ఆర్డీవోలు ఆన్లైన్ ద్వారా జిల్లా రెవిన్యూ అధికారికి పంపించాలని, జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి అర్హత ఉన్న దరఖాస్తులను పంపించడం జరుగుతుందని కలెక్టర్ చేశారు. ఆర్డీవోలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ పథకం కింద దరఖాస్తులను పంపించాలని సూచించారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య మాట్లాడారు .

## గ్రామీణ ప్రాంత ప్రజలలో కుటుంబ నియంత్రణ పట్ల అవగాహన కల్పించాలి



జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





నల్లగొండ (అక్షర కలం )ప్రతినిధి

శనివారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ డివిజన్ పరిధిలోని దేవరకొండ మండలం, బొడ్డుపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఓపి రిజిస్టర్, ఏఎన్ సీ,ఈడిడి,హై రిస్క్ రిజిస్టర్లు, ఐరన్ ఫోలిక్ మాత్రల పంపిణీ, డెలివరీలు, సీజనల్ వ్యాధుల వివరాలను పరిశీలించదమే కాకుండా డాక్టర్ తో అడిగి తెలుసుకున్నారు.కాగా శనివారం 65 మంది ఔట్ పేషెంట్లు పి హెచ్ సి కి వచ్చారు. సీజనల్ వ్యాధులతో వస్తున్న వారి వివరాలను డాక్టర్ విజయతో అడిగి తెలుసుకున్నారు. పి హెచ్ సి ల ద్వారా సాధారణ ప్రసవాలు అయ్యేలా చూడాలని చెప్పారు. గర్భిణీ స్త్రీలు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకోవడమే కాకుండా, పౌష్టికాహారం తీసుకునేలా చూడాలన్నారు. ఈ డి డి క్యాలెండర్ ను తు. చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. దేవరకొండ లాంటి మారుమూల గిరిజన ప్రాంతాలలో ప్రజలు అవగాహన లోపంవల్ల కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించరని, అందువల్ల వారికి కుటుంబ నియంత్రణ పద్ధతుల పై అవగాహన కల్పించాలని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం ముదిగొండ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.వంటగది,డైనింగ్ లను పరిశీలించగా, కిచెన్ లో నుండి వెళ్లే వృధా నీరు ఓపెన్ డ్రైనేజీ ఉండడం, అంతేకాక వాష్ రూమ్ ల ద్వారా బయటకు వెళ్లే మురుగునీరు ఓపెన్ డ్రైనేజీ ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేశారు . ఓపెన్ డ్రైనేజ్ వల్ల విద్యార్థులకు ఇబ్బంది కలాగాకుండా చూడాలని ప్రిన్సిపల్ హనుమ కుమారిని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులతో ముఖతా ముఖి మాట్లాడుతూ చరిత్ర ,భౌగోళిక శాస్త్రం, జనరల్ నాలెడ్జి సబ్జెక్టులపై పలు విషయాలను అడిగి సమాధానాలను రాబట్టారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు . జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి ,,మండల అధ్యక్షులు జయరాం రెడ్డి



మంగపేట, ఆగస్టు 23 ( అక్షర కలం ) : కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకుశనివారం మంగపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాం రెడ్డి మాట్లాడుతూ రైతన్నల పట్ల చిత్తశుద్ధి ఉన్నపార్టీ కాంగ్రెస్ పార్టీ, రైతన్నను రాజును చెయ్యాలి అనే సంఖల్పం కాంగ్రెస్ సర్కార్ ది అన్నారు. శనివారం మండలంలోని మల్లూరులో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన ధర్నాకి అర్థం ఏంటో తెలియని నాయకులు కాకులమర్రి లక్ష్మణ్ అని ఎద్దేవా చేశారు. ఎరువుల సరఫరా (ఎగుమతి, దిగుమతులు ) రాష్ట్ర ప్రభుత్వంచే కాకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుంది అని బీఆర్ఎస్ పార్టీ తెలుసుకోవాలని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్రానికి ఖచ్చితంగా ఎరువుల సరఫరా సకాలంలో చెయ్యాలని పార్లమెంట్ ఆవరణలో అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మంది ఎంపీలు నిరసన చేశారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ కేవలం ఓట్ల కోసం రాజకీయం చేస్తూ త్వరలో స్థానిక సంస్థ ఎన్నికలు రానుండడంతో చిల్లర రాజకీయం చేయడం మానుకోవాలని అన్నారు. గత యాసంగి సీజన్ లో ప్రకృతి విపత్తుతో వచ్చిన భారీ వర్షాల కారణంగా పంట నేల పాలు కావడంతో ఆనాడు వ్యవసాయ అధికారులతో పంట నష్టం సర్వే చేసి, అంచనా వేసి ప్రభుత్వనికి నివేదిక పంపగా 5 కోట్ల రూపాయలు మంజురు అయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఫండ్ కేటాయించిన వెంటనే లబ్ధిదారులకు మంత్రి సీతక్క చేతుల మీదుగా అందజేయనున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్. రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు లక్ష రూపాయలు రుణమాఫీ చేసిందని, నేడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా రెండు లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ సర్కార్ అని అన్నారు. దొర కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో వరి వేస్తే ఉరే అని చెప్పి%శీ%ది మీ పాలనలోనే అన్నది గుర్తు తెచ్చుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు ఒక్కో క్వింటా కు 500 రూపాయలు బోనస్ ఇస్తూ సకాలంలో రైతు భరోసాను ఇచ్చి పెట్టుబడి సాయం చేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మీ నియంత, హిట్లర్ పాలనకు విసుగెత్తిన ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వంను కోరుకున్నారన్నారు. ప్రజలు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపైన బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న చిల్లర రాజకీయాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా వున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ. హిదాయతుల్లా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, నాయకులు తూడి భగవాన్ రెడ్డి, కారుపోతుల నర్సయ్య గౌడ్, సయ్యద్ హుసేన్, చందర్లపాటి శ్రీనివాస్, బట్ట రామారావు, పూనెం ప్రశాంత్, మాటూరి నర్సింహారావ్, అహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

## డీజే కు అనుమతి లేదు, ఎవరైనా ఉపయోగిస్తే చట్ట పరమైన చర్యలకు బాధ్యులు అవుతారు

## నల్లగొండ పట్టణ శాంతి సంఘం సభ్యులతో సమావేశం

### కె శివరాం రెడ్డి, నల్గొండ డి.ఎస్.పి





నల్లగొండ,ఆగస్టు, 23 (అక్షర కలం )

రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉద్దేశించి, నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ గారి ఆదేశానుసారం, నల్లగొండ సబ్ డివిజన్ డి.ఎస్.పి శ్రీ కె శివరాం రెడ్డి గారు నల్గొండ పట్టణంలోని శాంతి సంఘం సభ్యులతో, గణేష్ నిర్వాహకులతో పట్టణంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో శాంతి సంఘ సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ, నల్లగొండ పట్టణ ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అదేవిధంగా గణేష్ మండప నిర్వాహకులకు ఈ క్రింది సూచనలు చేశారు:గణేష్ ఏర్పాటు వివరాలను విధిగా ఆన్లైన్ చేసుకోవాలి. గణేష్ మండపం వద్ద మైక్ సెట్ ల సౌండ్ వల్ల ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి.మండపాలను రోడ్డు మధ్యలో కాకుండా కాలనీలలోని ఖాళీ ప్రదేశంలో పెట్టుకోవడం వల్ల ఇతరులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటుంది. మండపం వద్ద టపాకాయలు గాని, అగ్నికి కారణమగు వస్తువులను ఉండనివ్వకూడదు. మండపం వద్ద జరుపు కార్యక్రమాలు రోడ్డుపై పోవు వారికి అసౌకర్యం కలిగించకుండా చూసుకోవాలి. మీ వాలెంటీర్లను జన సమూహాన్ని క్రమబద్ధీకరించునట్లు మండప నిర్వాహకులు తగు చర్యలు తీసుకోవాలి.మండపాన్ని మూయుటకు ముందు ప్రతి రాత్రి, విగ్రహం వద్ద వెలిగించివున్న నూనె దీపాల విషయములో తగు జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిచో దీపం క్రిందపడి అగ్ని ప్రమాదం జరిగే అవకాశమున్నది అని గమనించాలి.గణేష్ మండపం వద్ద కొత్త వస్తువులు గాని, బ్యాగ్ లు గాని, బ్రీఫ్ కేసులు గాని, బొమ్మలు తదితర అనుమానాస్పద వస్తువుల గురుంచి చూడాలి. అట్టి వస్తువుల్లో ప్రేలుడు పదార్థాలు ఉండే అవకాశం ఉంది. అందువలన మండప నిర్వాహకులు ప్రతి రోజు మండపాన్ని సోదా చేసి వాటి విషయమై పరిశీలించి, ఏదైనా అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియచేయగలరు.మండపం వద్ద ఇసుక బస్తాలను, నీటి బకెట్లను అగ్ని నిరోధకంగా ఉంచాలి.సాంస్కృతిక కార్యక్రమాలకు స్టేషన్ హౌస్ ఆఫీసర్ గారి అనుమతి తప్పనిసరి మరియు రాత్రి 10 గంటల లోపు ముగించాలి.రాత్రి సమయంలో గణేష్ మండపం నందు ఉత్సవ కమిటీ వారు కనీసం ఇద్దరు మండపం వద్ద ఖచ్చితంగా ఉండాలి.అనంతరం పీస్ కమిటీ సభ్యులు ఇచ్చిన సూచనలను, సలహాలను గణేష్ మండప నిర్వాహకులు పాటించాలని సూచించారు.ఇట్టి సమావేశంలో నల్గొండఅశోక్ రెడ్డి గారు మాట్లాడుతూ, గణేష్ నిర్వాహకులకు తగు సూచనలు ఇస్తూ, భక్తులకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని డిపార్ట్మెంట్స్ తో సమన్వయము చేస్తూ, జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నల్గొండ టూ టౌన్ సిఐ రాఘవరావు, నల్గొండ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహాలక్ష్మయ్య, నల్గొండ వన్ టౌన్ ఎస్ఐ గోపాలరావు, నల్గొండ టూ టౌన్ ఎస్ఐ సైదులు, నల్గొండ రూరల్ ఎస్సై సైదా బాబు, మున్సిపల్ కమిషనర్ , గ్రంథాలయ ఛైర్మెన్ హఫీజ్ ఖాన్, అబ్బగోని రమేష్, లక్ష్మయ్య, ఖలీం, హాశం , వీరెల్లి చంద్ర శేఖర్, కర్నాటి యాదగిరి, కౌన్సిలర్స్ అదేవిధంగా నల్గొండ పట్టణ పీస్ కమిటీ సభ్యులు, గణేష్ మండప నిర్వహకులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాల్లో జాగ్రత్తలు పాటించాలి



రామన్నపేట ఆగస్టు 23 బీ అక్షర కలం (ప్రతినిధి)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ ఉత్సవ ఆర్గనైజర్లు, పీస్ కమిటీ సభ్యులతో రామన్నపేట ఎస్సై నాగరాజు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గణపతి విగ్రహాలు రోడ్డుకు అడ్డంగా పెట్టకూడదని డీజేలు పెట్టడానికి అనుమతి లేదని, రాత్రి 10 తర్వాత సౌండ్ సిస్టమ్స్ పెట్టకూడదని, అన్నారు. రాత్రి సమయాలలో గణపతి మండపాల దగ్గర ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా ఉండాలని, అగ్నిమాపక నియంత్రణ యంత్రాలను మరియు ఇసుక, నీటిని కచ్చితంగా ఉండాలని, విగ్రహ నిమజ్జన సమయంలో రూట్ ప్లాన్ల ను ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్లో తెలియచేయాలినీ గణేష్ లడ్డు విషయంలో జాగ్రత్త గా ఉండాలని, పోలీసు సూచనలు పాటించి ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలినీ ఉత్సవ కమిటీలకు తెలియజేశారు. ఎవరైనా సూచనలు ఉల్లంఘించిన వారిపైన, అసభ్యకరమైన పాటలు అధిక ధ్వని పెడితే అటువంటి వారిపై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసు సిబ్బందికి ఆత్మరక్షణలో శిక్షణ..

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్








నల్లగొండ, ఆగస్టు 23 (అక్షర కలం )

మహిళ పోలీస్ సిబ్బంది, పురుష సిబ్బందితో సమానంగా ప్రజల్లోకి వెళ్లి విధులు నిర్వర్తించే సమయంలో వారికి ఎదురయ్యే సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనటకు గాను వారిలో ఆత్మ విశ్వాసం,ధైర్య కలిగించడానికి జిల్లా పోలీసు కార్యాలయంలో వారం రోజుల పాటు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణా ఇవ్వడం జరిగింది.ఈ రోజు ముగింపు కార్యక్రమానికి జిల్లా ఎస్పీ గారు హాజరై మాట్లాడుతూ పోలీసు శాఖలో విధి నిర్వహణలో నిత్యం అనేక రకాల విధులు క్రైమ్ సంబంధిత, నేర పరిశోధన, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్,బందోబస్తులు, డ్రంక్ అండ్ డ్రైవ్, నేరస్థులను పట్టుబడి చేయడం లాంటి విధులు నిర్వర్తించాల్సి వస్తుంది.ఈ క్రమంలో అనేక సమస్యలు ఎదురవుతాయని,అలాంటపుడు మహిళ సిబ్బంది ధైర్యంగా ఎదుర్కొనుటకు ఈ శిక్షణలో నేర్చుకున్న మెలకువలు ఎంతో దోహదపడతాయని అన్నారు.ఈ శిక్షణ ద్వారా వారిలో ఆత్మసైర్యం కలిగి నేర నియంత్రణ,శాంతి భద్రతలు పరిరక్షణకు అన్ని రకాల విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా చేయడం జరిగిందని అన్నారు.అలాగే ఈ శిక్షణలో నేర్చుకున్న మెలకువలు ఎల్లప్పుడు సాధన చేయాలని మహిళ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక ఐపీఎస్, ఎస్.బి సిఐ రాము, మహిళా పోలీసు స్టేషన్ సీఐ కరుణాకర్,ఆర్.ఐ సంతోష్,మహిళా ఎస్.ఐలు మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ ల సరఫరా కొరకు ఆగస్టు 27 లోపు టెండర్లు దాఖలు చేయాలి.... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

5 డెంగ్యూ ఏలిసా వాషర్, రీడర్ మిషన్ ల సరఫరా చేయడానికి టెండర్లు దాఖలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సీల్డ్ కవర్ టెండర్లను ఆఫ్ లైన్ పద్ధతిన ఆగస్టు 27 మధ్యాహ్నం 3.00 గంటల్లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయంలో అందజేయాలని, 27 లోగా దాఖలైన టెండర్ లను ఆగస్టు 28 న మధ్యాహ్నం 2.00 గంటలకు ఫైనల్ చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# కమీషన్ల కోసమే కాల్లేశ్వరం నిర్మాణం

### - ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి





నకిరేకల్ నియోజకవర్గం/ ఆగస్టు 23 : అక్షర కలం (ప్రతినిధి)

కమిషన్ల కొరకే బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం నిర్మించిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రోజుననల్గొండ జిల్లా నార్కెట్పల్లి లోని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి నార్కెట్పల్లి నుండి మాంద్ర వరకు 14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన %=.రా% వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. ఎంపి చామల కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే మేము ముందుకు పోతున్నామని, నేడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్నామని, త్వరలో అంబులెన్స్ కూడా సౌకర్యాన్ని కల్పిస్తామని ఇంట్రిగెటెడ్ స్కూల్ ను త్వరలో నిర్మాణం చేపట్టారని , నేడు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని అన్నారు బిఆర్ఎస్, బిజెపి పార్టీల అలసత్వం వల్లనే నేడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ,కమీషన్ల కోసమే కాల్లేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో నార్కట్ పల్లి ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి

నల్లగొండ, ఆగస్టు,23 (అక్షర కలం )

భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణంపట్ల తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సురవరం సుధాకర్ రెడ్డి గారి మరణం తెలంగాణ ప్రజలకు తీరని లోటని ఆయన తెలిపారు. విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్ట్ భావాలను పునికిపుచ్చుకొని జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పని చేసిన గొప్ప నేత సురవరం గారని వివరించారు. తెలంగాణ కు చెందిన సురవరం గారు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేయడం మనకు గర్వకారణమన్నారు రెండు సార్లు నల్గొండ ఎంపీగా పని చేసిన సురవరం సుధాకర్ రెడ్డి ప్రజల పక్షపతిగా పేదల అభ్యున్నతి కోసం పని చేసారని , ఒక మంచి వామపక్ష భావజాలం ఉన్న నాయకుడిని తెలంగాణ కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తు, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలియజేశారు.



# ఎన్జీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం...







నల్లగొండ, ఆగస్టు, 23 (అక్షర కలం )

విశ్వబంధుత్వ దినోత్సవం సందర్భంగా శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్స్, సోషల్ సర్వీస్ వింగ్ బ్రహ్మకుమారిస్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్తంగా నిర్వహించిన మెగా రక్తదానం శిబిరాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాలు ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించారు. రక్తదాన శిభిర కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ ఆర్ మదన్ మోహన్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ యన్ ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి డాక్టర్ పి మద్దిలేటి పాల్గొన్నారు. మెగా రక్తదానశిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్ మదన్ మోహన్ మాట్లాడుతూ రక్తదానంతో మరొక జీవితాన్ని నిలబెట్టి ప్రాణం పోస్తున్నారని అన్నారు. టి మద్దిలేటి మాట్లాడుతూ మహాత్మ గాంధీ యూనివర్సిటీ పరిధిలో ప్రముఖ నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ప్రజలకు అత్యవసర , ప్రాణాపాయ సమయాల్లో రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలు మీరు నిలబెడుతున్నారని



అన్నారు .బ్రహ్మకుమారి ఈశ్వరియ నల్గొండ ఇంచార్జ్ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అన్నారు. శిబిరంలో ఎన్ఎస్ఆర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు ఇతరులు 60 బ్లడ్ యూనిట్స్ రక్తాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ నల్గొండ డాక్టర్ పుల్లారావు, సైదిరెడ్డి, బ్రహ్మకుమారి సభ్యులు,యన్ ఎస్ ఎస్ యూనిట్స్ నర్సింగ్ కోటయ్య, ఎం వెంకటరెడ్డి, డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, డాక్టర్ ఏ మల్లేశం, ఎం సావిత్రి బోధన, బోధనేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# మామిడిగూడెం ఆదివాసులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి



**అక్షర కలం /భద్రాచలం**

సర్వేనెంబర్ 62,65 భూములు ప్రజలకు పంచాలి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో పిఓ కి వినతిచర్ల మండలం మామిడిగూడానికి చెందిన 50 కుటుంబాలు 1995 నుంచి సర్వేనెంబర్ 62.65 లో సాగులో ఉన్నారు ఈ మధ్యకాలంలో దుమ్ముగూడెం కు చెందిన ఫారెస్ట్ వారు అక్రమంగా భూమి లోకి వచ్చి ఆదివాసులను బెదిరించి పంటలు పీకినట్టుగా మొక్కలు తీసేసినట్టుగా కేసులు నమోదు చేశారు తక్షణమే వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని ఆ భూములను ఆదివాసి ప్రజలకు పంచాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు చర్ల వచ్చిన ఐ టి డి ఏ పిఓకి వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం న్యూ డెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూచర్ల మండలంలో ఆదివాసి ప్రజలకు హక్కులు ఉన్న భూమిలోకి పోయే పరిస్థితిని ఫారెస్ట్ వారు కల్పించడం లేదని సాగులో ఉన్న భూములను గుంజుకొని అమాయకులైన ఆదివాసులపై తప్పుడు కేసులు నమోదు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ చర్యలను ఉపసంహరించుకోవాలని కోరుతున్నాం. గతంలో కూడా ఫారెస్ట్ వారికి గుర్తు చేశాం అయినా మామిడిగూడెం కూడా చెందిన తొమ్మిది మంది మహిళలని అరెస్టు చేసి ఏడుగురుపై కేసు నమోదు చేసి ఒకరిని వదిలిపెట్టి ఇంకొకరు ఎటుపోయారో తెలవని పరిస్థితిలో ఉన్నదని ఆచూకీ దొరకడం లేదని వారు పిఓ కి గుర్తు చేశారు తక్షణమే ఆ మహిళ ఆచూకీ తెలపాలని సర్వేనెంబర్ 62 65 భూములు ఆదివాసి ప్రజలకు పంచాలని 1/70 యాక్టు ఏజెన్సీ చట్ట ప్రకారం ఇక్కడ ఆదివాసులని అధికారులు నియమించాలని ఇక్కడ ఫారెస్ట్ వారు సామాజిక వర్గాలతోటి అధికారం చలా ఇస్తున్నారని ఇది మానుకోవాలని వారన్నారు ఏ సామాజిక వర్గమైన పేద ప్రజలకు న్యాయం చేసేటట్టుగా చట్టాలకు అనుకూలంగా లోబడి పని చేయాలని వారు గుర్తు చేశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని ఇంకో మహిళ ఆచూకీ వెల్లడించాలని లేనిపక్షంలో దశల వారి ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా తెలియజేస్తున్నాం. అనంతరం పిఓ ఈ సమస్యని త్వరలోనే పరిష్కరిస్తామని ఫారెస్ట్ వారితో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లం రామకృష్ణ తెల్లం పెంటమ్మ కొమరం సమ్మయ్య చల్లం శ్రీను శ్యామల అరుణ తెల్లం వెంకటరమణ కొమరం రామక్క తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా బ్యాగ్ లెస్ డే నిర్వహణ....

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ

### బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా గడిపేలా చర్యలు

### బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం విద్యార్థులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ప్రతి నాల్గవ శనివారం ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శనివారం బ్యాగ్ లెస్ డే లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ ను సందర్శించడానికి వచ్చిన జెడ్పిహెచ్ఎస్ వివి పాలెం 6 నుంచి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కలిసారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయం, ట్రెజరీ, ఇతర శాఖలకు వెళ్లి పిల్లలు విజిట్ చేసి వాటి పని తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిల్లలతో మాట్లాడి సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శనలో ఏమేమి గ్రహించారో అడిగి తెలుసుకున్నారు. ఖమ్మం జిల్లాలో నేడు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే అమలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఇక నుంచి ప్రతి నెలా 4వ శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో బ్యాగ్ లెస్ డే జరుగుతుందని అన్నారు. బ్యాగ్ లెస్ డే రోజున పాఠశాలల్లో క్విజ్, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడా పోటీల నిర్వహణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. కూరగాయల మార్కెట్ల సందర్శన, సర్వే నిర్వహణ, బుక్ ఫేర్ నిర్వహణ వంటి వివిధ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. స్థానిక నైపుణ్యాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వృత్తిపరమైన, వివిధ పనులకు సంబంధించిన నైపుణ్యాలపై ఉన్నత తరగతి విద్యార్థులకు అవగాహన, అనుభవం కల్పించేలా కార్యక్రమాల అమలుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. బ్యాగ్ లెస్ డే సందర్భంగా పిల్లలు సరదాగా, ఉల్లాసంగా గడిపేలా మంచి కార్యక్రమాలను రూపొందించి అమలు చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లకు తెలిపారు. బ్యాగ్ లెస్ డే లో భాగంగా పిల్లలకు పాఠశాలలో పాఠ్యంశాల బోధన కాకుండా ఆటలు, ఇతర వినోద కార్యక్రమాలు, సామాజిక ప్రోగ్రాం, నైపుణ్య శిక్షణ వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తరగతి గది బోధనకు బదులుగా ఆచరణాత్మక, ఇంటరాక్టివ్ కార్యకలాపాలపై దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి నాగ పద్మజ, జెడ్.పి.హెచ్.ఎస్. వివి పాలెం హెడ్మాస్టర్ శ్రీమన్నారాయణ, ఉపాధ్యాయులు ఏ. రమాదేవి, డోరిస్, శైలజ, మాధవి, దాస్, వెంకటేశ్వర్లు నగేష్, నాగులు, పుల్లయ్య, పిఈటి ఆదర్ష్ కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదంటారు



**అక్షర కలం/ కారేపల్లి:**

వర్షాలు ముగిసి ఓరుపు ఇచ్చి ఎరువుల దుకాణాల వద్ద రోజుల తరబడి రైతులు లైన్లో మగ్గుతున్న యూరియా కొరత లేదంటారు కానీ రైతులకు ఇవ్వరు రైతు ఘోష పట్టకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు విమర్శించారు. సిపిఎం సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కరపటి రాములు 12వ వర్ధంతి ధరావత్ వినోద్ అధ్యక్షతన జరగగా ఆయన మాట్లాడుతూ యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడతా ఉంటే కారణం మీరంటే మీరంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిట్టుకోవడం మినహా రైతులకు అందించింది లేదని, రైతులు వారి భార్యా పిల్లలు ప్రభుత్వ ఎరువుల దుకాణాల ముందు తెల్లవారుజాము నుంచి రాత్రి నడి జాము వరకు ఎదురుచూసిన ఇదిగో అదిగో వస్తాయ్ అంటూ సరైన సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వం పరువు సమస్యగా భావించి రైతులను మభ్యపెడుతున్నదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని రైతుల ప్రయోజనాల కోసం అడ్డుగోడగా నిలబడతానని ఎర్రకోట మీది నుంచి చెప్పి 48 గంటలు గడవకముందే అమెరికా నుంచి దిగుమతి అయ్యే పత్తిపై 11 శాతం పన్నులు ఎత్తివేసి ప్రస్తుతం పత్తి సాగులో ఉన్న రైతుల నడ్డి విరిచారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు ప్రభుత్వం ప్రజా ప్రభుత్వాలు అని చెప్పుకుంటున్నప్పటికీ కచ్చితంగా కార్పొరేట్ ప్రభుత్వము లేనని బొంతు రాంబాబు పేర్కొన్నారు. ఎన్నికల్లో లబ్ధి కోసం ట్రంప్ ను వ్యతిరేకిస్తున్నట్లు మాట్లాడిన చేతలు మాత్రం అమెరికా జూనియర్ భాగస్వామిగా భారత్ వ్యవహరిస్తున్నదని దీనివలన భారత ప్రజలు తీవ్రంగా నష్టపోతారని స్వాతంత్రం సార్వభౌమత్వం అమెరికన్ సామ్రాజ్యవాదానికి తాకట్టు పెట్టడమేనని రైతులు పేదలు కార్మికులు ఐక్యమై ఎర్రజెండా నాయకత్వంలో పోరాడటమే మార్గమని అదే కరపటి రాములుకి ఇచ్చే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు,మండల కార్యదర్శి కే నరేంద్ర,డివిజన్ కమిటీ సభ్యులు వజ్రామారావు మండల కమిటీ సభ్యులు సురభాగ ధనమ్మ, వల్లే బోయిన కొండలరావు, యనమనగండ్ల రవిబాబు, శాఖ కార్యదర్శి సురభాక సర్వయ్య, మాజీ సర్పంచ్ కరపటి రాంబాయి,సీనియర్ నాయకులు కరపటి సీతారాములు,కరపటి లక్ష్మయ్య, మన్నెం బ్రహ్మయ్య, ధరావత్ రవికుమార్, బచ్చల వెంకన్న,బచ్చల బుజ్జమ్మ, ధరావత్ సరిత, అంగడి వెంకన్న, ధరావత్ లాలు, ఈసం వీరస్వామి, భూక్య శ్రీను,వెంకటేష్,మన్సూర్ తదితరులు పాల్గొన్నారు. కరపడి సీతారాములు జెండా ఆవిష్కరించారు.

# భద్రాచలం కరకట్టపై చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం



**అక్షర కలం /భద్రాచలం**

భద్రాచలం కరకట్టపై తెలుగుదేశం కార్యకర్తలు నాయకుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం జూన్ ,జూలై ,ఆగస్టు నెలలు వస్తున్నాయి అంటే భద్రాచలం ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారన్న నిద్రపోతున్నారన్న దానికి కారణం భద్రాచలంలో ఉన్నటువంటి కరకట్టనే ఈ కరకట్టను 2004 ,2005 సంవత్సరాలలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు అప్పటి మంత్రి అయినటువంటి తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఈ కరకట్టను భద్రాచలం ప్రజానీకం కోసం ఎటపాక నుండి సుభాష్ నగర్ కాలనీ సాయిబాబా గుడి వద్ద వరకు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కరకట్టను ఏర్పాటు చేయటం వల్ల భద్రాచలం పట్టణానికి ఎంత పెద్ద గోదావరి వరద వచ్చినా నీరు రాకుండా కాపాడుతుంది దీనికి కారణం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అప్పుడు జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరావు అని చెప్పాలి 50 అడుగుల గోదావరి వచ్చిన భద్రాచలం పట్టణంలోకి గోదావరి వరద వచ్చేది ప్రస్తుతం ఆ వరదరావడం లేదు అందుకుగాను విజనరీ లీడర్ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని జ్ఞాపకం తెచ్చుకొని ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ భద్రాచలం కరకట్ట భద్రాచలం పట్టణానికి మొత్తం శ్రీరామరక్ష అని, భద్రాచలం కరకట్ట లేకుంటే భద్రాచలం ప్రజలు లేనట్టేనని 2022లో వచ్చినటువంటి 72 అడుగుల గోదావరిని కూడా ఈ కరకట్ట తట్టుకున్నదని రానున్న స్థానిక సంస్థల్లో కూడా తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన టిడిపి కలిసి పోటీ చేయడం జరుగుతుందని ప్రజలందరూ తెలుగుదేశం పార్టీ చేసినటువంటి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని స్థానిక సంస్థల్లో సత్తా చాటాలని వారు తెలిపారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాసన్ నాయకులు కుంచాల రాజారాం సొసైటీ అధ్యక్షులు అభినేని శ్రీనివాసరావు భద్రాచల మండల అధ్యక్షుడు తాళ్లూరి చిట్టిబాబు ఉపాధ్యక్షులు రేపాక రాంబాబు కోశాధికారి కొడాలి లక్ష్మీ నరసింహారావు నాయకులు కె రాఘవ గుణ్ణం రమేష్ కొండవీటి చిరంజీవి ఇంటూరు శ్రీనివాసరావు కొండవీటి సుబ్రహ్మణ్యం దొడ్డపనేని భాస్కర్ %౧% సర్వేశ్వరరావు నూతల పా టి కృష్ణ తాళ్లూరు రాము పోటు వెంకటేష్ సూరపనేని వేణు నాయకులు తెలుగుదేశం పార్టీ పార్టీపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సురవరం మృతితో పోరాట యోధున్ని కోల్పోయాం

### –సిపిఐ జిల్లా సమితి సంతాపం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**





ఖమ్మం: సిపిఐ అగ్రనేతలో ఒకరు, మాజీ పార్లమెంట్ సభ్యులు సు రవరం సుధాకర్ రెడ్డి మృతితో భారత జాతీ ఒక పోరాట యోధున్ని కోల్పోయిందనిసిపిఐ ఖమ్మం జిల్లా సమితితెలిపింది ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. విద్యార్థి దశ నుండి ప్రారంభమైన సుధాకర్రెడ్డి పోరాట జీవితం అనేక దశాబ్దాల పాటు ప్రజా ఉద్యమాలకు ప్రేరణగా నిలిచిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు తెలిపారు. విద్యార్థి జీవితంలో పాఠశాల సమస్యలపై మొదలైన ఆయన పోరాట జీవితం తుది వరకు కొనసాగిందన్నారు. విద్యార్థి నాయకునిగా, యువజన నాయకునిగా అఖిల భారత స్థాయిలో పని చేసిన సు రవరం పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎన్నో ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ విస్తరణకు కృషి చేశారన్నారు. మూడు దశాబ్దాల కాలంలో భారత పార్లమెంట్లో రూపుదిద్దుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టానికి సంబంధించి డ్రాఫ్ట్ తయారీలో సురవరం కీలక పాత్ర పోషించారని హేమంత రావు తెలిపారు. నిరాడంబర జీవితానికి నిలువెత్తు నిదర్శనంగా చెప్పుకునే సుధాకర్రెడ్డి గొప్ప మార్క్సిస్టు మేధావి అని, తన కంచు కంఠంతో ప్రజా సమస్యలను వెలుగెత్తి చాటి, పరిష్కారం కోసం పరితపించాడన్నారు. సురవరం మృతి వామపక్షా ఉద్యమానికి తీరని లోటని ఆయన మృతితో ఓ పేదల గొంతుక మూగబోయిందన్నారు. సురవరం ఆశయ సాధనకు పునర్ అంకితం రావాలని హేమంతరావు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. సురవరం సుధాకర్ రెడ్డికి నివాళులర్పిస్తూ జిల్లా వ్యాపితంగా సంతాప సభలను నిర్వహించారు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక ప్రియదర్శిని కళాశాలలో సంతాప సభ జరగగా అన్ని మండల కేంద్రాల లో సభలు నిర్వహించారు సుధాకర్ రెడ్డి అంత్యక్రియలు అధికారలాంచనాల మధ్య ఆదివారం జరగనున్నాయి ఆయన మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి అప్పగించనున్నారు.

# చెతికిల పడ్డ కుటుంబాన్ని ఆర్థింగా ఆదుకున్న చైతన్య పురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్ యాదవ్:

**హైదరాబాద్: ఆగష్టు 23, ( అక్షర కలం) : చైతన్య పురి**

డివిజన్ ప్రజలకు ఎల్లప్పుడు అన్ని విధాల అండగా ఉంటాననిచైతన్య పురి బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్ యాదవ్ పేర్కొన్నారు. చైతన్య పురి డివిజన్ కి చెందిన శివమ్మ ఇటివలే తన భర్త వెంకటయ్య , మరియు కన్న కొడుకు క్రృష్ణ లు వరుసగా మరణించడంతో శివమ్మ ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటునట్లు ఆకుటుంబానికి ఎల్లప్పుడు అండగా నిలుస్తున్న శ్రీశైలం , డివిజన్ అధ్యక్షులు తోట మహేశ్ యాదవ్ ద్రుష్ఠికి తీసుకొచ్చారు. వేంటనే మహేశ్ యాదవ్ సమస్యను గమనించి శివమ్మ కుటుంబాన్ని స్వయంగా ఆదుకొని ఆర్థికంగా చేయుత నందించారు. ఆపదలో ఉన్నవారికి ఆపద్బంధువుగా మానవతా హస్తం అందించిన తోట మహేశ్ యాదవ్ మరేందరికో ఆదర్శంగా నిలుస్తారని స్థానికులు పేర్కొన్నారు. తమ డివిజన్ లో ఇలాంటి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకి తన వంతు సహకారాన్ని అందిస్తానని మహేశ్ యాదవ్ అన్నారు.



# సిపిఐ దిగ్గజ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి - మాజీ ఎంపీ నామ సంతాపం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

సిపిఐ దిగ్గజ నేత, సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మృతి పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. రెండుసార్లు పార్లమెంట్‌కు ఎన్నికైన ఆయన ప్రజా సమస్యలపై ధైర్యంగా పోరాడారని కొనియాడారు. ప్రజల కోసం ఎల్లప్పుడూ నిబద్ధతతో పనిచేసి, దశాబ్దాలపాటు సిపిఐలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన నీతి, నిజాయితీ, త్యాగస్ఫూర్తి అందరికీ ఆదర్శమని, పేదలు, కార్మికులు, రైతుల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడి, నిరాడంబరంగా జీవించారని గుర్తుచేశారు. స్వాతంత్ర సమరయోధుడు వెంకట్రామిరెడ్డి కుమారుడిగా తెలుగు ప్రజలకు గౌరవం తెచ్చారని, సిపిఐలో క్రమశిక్షణకు ప్రతీకగా నిలిచారని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఆయన ప్రసంగాలు మేధావులను ఆకట్టుకోవడమే కాకుండా, ఆయన ఆలోచనలు కొత్త తరాలకు మార్గదర్శకమని తెలిపారు. సురవరం సుధాకర్ రెడ్డి మరణం వామపక్ష ఉద్యమాలకే కాకుండా తెలుగు ప్రజలకు కూడా తీరని లోటు అని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# శుభాష్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**అక్షర కలం/భద్రాచలం**



భద్రాచలం మండలంలో శుభాష్ నగర్ కాలనీలో అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకి కాలనీ వాసులు ఘనంగా స్వాగతం పలికారు. మండల అధికారులు, మండల నాయకులు, మరియు కాలనీవాసుల సమక్షంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## హేమాచలుడిని దర్శించుకున్నమాజీ డీజీపీ



**మంగపేట, ఆగస్టు 23 ( అక్షర కలం ) :**

రెండో యాదగిరి గుట్టగా ప్రసిద్ధి చెందిన ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనృసింహస్వామిని శనివారం తెలంగాణ మాజీ డీజీపీ గోపినాథ్ రెడ్డి సతీ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన గోపినాథ్ రెడ్డి దంపతులకు ఆలయ కార్యనిర్వహణాధికారి ఆర్.మహేష్, ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భాలయంలో స్వామి వారికి గోపినాథ్ రెడ్డి దంపతుల గోత్ర నామాలతో అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు గోపినాథ్ రెడ్డి దంపతులకు అందించి ఆశీర్వవచనం చేశారు. వారి వెంట మంగపేట సెకండ్ ఎస్సై సురేష్, ట్రైనీ ఎస్సై శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రపంచంతో పోటీ పడాలి...




**అక్షర కలం /ప్రతినిధి**

నడుస్తున్న పోటీ ప్రపంచంతో పోటీపడి చదవాలని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. శనివారం ఎం. వి.ఆర్. ప్రసాద్ మరియు ఎం. ఏ. భవాని మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యస్సీ భౌతిక శాస్త్రంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి, బంగారు పతకాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్తమానికి అధ్యక్షత వహించిన ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో తాను ఎదురుకున్న పలు అనుభవాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు తాను ఎన్నుకున్న రంగంలో అత్యున్నత స్థానానికి ఎదగాలని అన్నారు. కళాశాలలో అనేక సౌకర్యాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా బంగారు పతకాలను, నగదు బహుమతిని అందజేస్తున్న ట్రస్ట్ స్థాపకులు వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్య కుమార్, పద్మజల సౌజన్యానికి అభినందనలు, ధన్యవాదములు తెలిపారు. గడిచిన విద్యా సంవత్సరం బియ్యస్సీ భౌతికశాస్త్రంలో టాపర్ గా నిలిచిన శిరీషకు ఐఐటి చదవడానికి అయ్యే ఖర్చు తానే భరిస్తానని ప్రిన్సిపాల్ ప్రకటించారు. ఈ విద్యార్థికి ఐఐటి లో సీటు వస్తే తలా ఐదు వేల రూపాయలు ఇస్తామని భౌతికశాస్త్రం విభాగ అధిపతి డా. ఎం. శ్రీనివాస్ రెడ్డి, గణితశాస్త్ర విభాగం అధిపతి వెంకట్ రెడ్డి ప్రకటించారు. అనంతరం అమెరికా నుండి ట్రస్ట్ వ్యవస్థాపకుల్లో ఒకరైన సుబ్రహ్మణ్య కుమార్ సెల్ ఫోన్ లో పంపిన సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎస్. శేఖర్, అధ్యాపకులు డా. వెల్దండి శ్రీధర్, డా. వి. వెంకటేశం, ఎం. వెంకటయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతాంగానికి వెన్నెముకగా ఉపయోగపడే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తామని, కాలువల భూసేకరణకు రైతులు సహకరించాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర కలం / ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లోని ఎల్లమ్మ తల్లిని దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసిన మంత్రి ఎల్లమ్మ చెరువును సందర్శించారు. 15 కోట్ల రూపాయలతో ఎల్లమ్మ చెరువు ఆధునికరణ సుందరీకరణ అభివృద్ధి జరుగుతుందని మంత్రి తెలిపారు. భవిష్యత్తులో టూరిజం హబ్ గా కప్పు గుట్ట, హరిత హెూటల్ తేవడంతో చెరువును అన్ని రకాల అభివృద్ధి చేసి వాటర్ బోట్స్ తీసుకొస్తామన్నారు. కొత్తచెరువు అభివృద్ధి, ట్యాంక్ బండ్ నిర్మాణం చేసి అభివృద్ధి చేస్తామన్నారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, అది పూర్తికాగానే పీజీ కాలేజీ వస్తుందన్నారు.



# జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్య సాధనకు ప్రయత్నించాలి

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





**సూర్యాపేట,ఆగస్టు,23 ( అక్షర కలం)**

శనివారం ఆయన సూర్యాపేట పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే బి సి వెల్ఫేర్ రెసిడెన్సియల్ పాఠశాల, కళాశాలను ఆకస్మిఖంగా విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్నంభోజనం చేశారు.కలెక్టర్ విద్యార్థినీలతో భోజనం చేస్తూ చదువు ,ఇతర అంశాలపై అభిప్రాయాలు,



తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తదుపరి డిగ్రీ రెండవ సంవత్సరం విద్యార్థినిలతో మాట్లాడుతూ జీవితంలో ఏం అవ్వాలనుకుంటున్నారని? ప్రశ్నించారు. అవినీతి రహిత సమాజాన్ని రూపొంది ంచేందుకు సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసి ప్రభుత్వ అధికారులమవుతామని, డాక్టర్,టీచర్,సిపి ఇండియన్ ఫారెస్ట్ అధికారి,జూనియర్ లెక్చరర్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అవ్వాలని ఉందని కలెక్టర్ కు విద్యార్థినిలు తెలిపారు.కలెక్టర్ విద్యార్థిని లకు కెరియర్ పై దిశా నిర్దేశం చేస్తూ.... ఒకసారి జీవితంలో ఏమి అవ్వాలో నిర్ణయించుకున్న తర్వాత మధ్యలో మార్చుకోకూడదని, అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ గమ్యాన్ని చేరేంతవరకు కష్టపడి చదువుకోవాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో డిమాండ్ ఏ రంగంలో ఉందో తెలుసుకోని, అనుభవం ఉన్న వారి సలహా తీసుకోని , నైపుణ్యాల ను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు.ఐటీ, మెడికల్, సివిల్ సర్వీసెస్, గ్రూప్స్,టీచర్ బిజినెస్, సి ఏ,వంటి ఏ రంగాల్లో ఇష్టమో, ఏ రంగంలో ప్రతిభ ఉందో గుర్తించి ఆదిశగా అడుగులు వేయాలని అన్నారు. వాటిని చేరుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని, జీవితంలో విజయం సాధించడానికి పట్టుదల, సహనం, ఆత్మవిశ్వాసం అవసరమని తెలిపారు. 5వ తరగతి నుండి డిగ్రీ వరకు 852 మంది విద్యార్థినులు ఇక్కడ చదువుకుంటున్నారని, డిగ్రీ విద్యార్థినిలకు ప్రత్యేకంగా కళాశాల కొరకు సూర్యాపేట పట్టణం విద్యా నగర్ మెట్రో హాస్పిటల్ వెనుక భాగం లో భవనమును ఏర్పాటు చేశామని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆ భవనం పరిశీలించి మంచిగా పెయింట్స్ వేయాలని,తరగతి గదులలో లైటింగ్స్, ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్, బాత్ రూమ్ లు వేరు వేరుగా ఏర్పాటు చేయాలని, ప్రతి ఫ్లోర్ లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బి సి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ నాయక్, ఆర్ సి ఒ స్వప్న, డి సి ఒ లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రోత్సహించమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశం

**జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల నాలుగో శనివారం బ్యాగ్ లెస్ డే అమలు**

**మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం**

**విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు అవకాశం**

**స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి, బ్యాగ్ లెస్ డే కార్యక్రమంలో విద్యార్థుల నైపుణ్యాలను తిలకించిన జిల్లా కలెక్టర్**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**







విద్యార్థుల్లో అభిరుచి, ఆసక్తిని బట్టి ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి ప్రోత్సహించడమే బ్యాగ్ లెస్ డే ముఖ్య ఉద్దేశమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పిల్లలకు చదువుల ఒత్తిడిని తగ్గిస్తూ, ఏకాగ్రతను పెంచుతూ ఉల్లాసపూరిత వాతావరణం ఉండేలా ఉపాధ్యాయులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. శనివారం, నెలలో నాలుగవ శనివారం నిర్వహించే బ్యాగ్ లెస్ డే కార్ర్యకమంలో భాగంగా స్థానిక ఇందిరనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులు కాగితపు బొమ్మలు పూలతో కలిపి చేసిన పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలకడంతో కలెక్టర్ మురిసిపోయారు. పిల్లలు తయారు చేసిన గ్రీటింగ్ కార్డ్స్, పోస్టర్ డిజైనింగ్, ఫజిల్స్ సాల్వింగ్, పేపర్ తో చేసిన పలు ఆకృతులను కలెక్టర్ తిలకించారు. నృత్యం, సంగీతం, పలు గీతాలు, గేయాలాపన, ప్రసంగాలు వంటి ప్రదర్శనలను ఆస్వాదించారు. ముఖ్యంగా మట్టి, పిండితో వినాయక విగ్రహాలు తయారు చేసిన విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులపై పుస్తకాలు, హెూంవర్క్ బరువును తగ్గించి, ఆటపాటలు, క్రీడలు, కళలు, పర్యావరణ పరిరక్షణ అవగాహన, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేందుకు వీలు కల్పించడం, చదువులపై ఏకాగ్రత పెంచడమే ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు తమ బరువైన బ్యాగులను నెలలో ఒక్కసారైనా పాఠశాలలకు తీసుకెళ్లకుండా ఆనందాన్ని కలిగించేందుకు వీలును బట్టి మ్యూజియం, చారిత్రక ప్రదేశాలు, ప్రభుత్వ కార్యాలయాల సందర్శన, సైన్స్ ప్రయోగాలు, విద్యపై స్కిట్, పతంగుల తయారీ, అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గణిత కార్నర్, రంగోలి, మోడల్ ఎన్నికలు, మాక్ అసెంబ్లీ, ఆర్థిక లావాదేవీల నిర్వహణ, బేస్డ్ లెర్నింగ్, ఆటలు, సంగీతం, నృత్యం, కళలు, ఇతర సృజనాత్మక కార్యక్రమాలలో పాల్గొనడానికి విద్యార్థులకు అవకాశం లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ ఉత్తమ రచనలను కళాత్మక రూపంలో ప్రదర్శించడానికి ఆసక్తిగా పాల్గొంటారని, సెలవుదినానికి ముందు రోజు విద్యార్థులు సంతోషంగా ఉండటం చాలా బాగుంటుందని అన్నారు. సమూహంగా నైపుణ్య కార్యకలాపాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి నెలలో నాలుగో శనివారం జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో బ్యాగ్ లెస్ డే గా అమలు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పండుగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతగా వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని కలెక్టర్ కోరారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో కాలుష్యానికి కారణమయ్యే, ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్ధతులను పక్కన పెట్టి, పర్యావరణ హిత మట్టి గణపతులకు ప్రాధాన్యమిద్దామని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. కలెక్టర్ సందర్శన సమయంలో ఉపాధ్యాయులు, విద్యా శాఖ అధికారులు, తదితరులు ఉన్నారు.





# యూరియా కోసం బారులు తీరిన జనం.



**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని యూరియా కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. యూరియా కోసం ప్రజలు తెల్లవారుజాము నుంచి లైన్లో నిలబడ్డారు ఇక్కడ యూరియా కేవలం 446 బస్తాలు రావడంతో సరిపడా యూరియా లేకపోవడంతో ప్రజలకు స్లిప్పుల్ రాసి నిలబడమని అంటున్నారు. దానితో ప్రజలు గంటల తరబడి నిలబడవలసి వస్తుంది. అంతేకాకుండా తంబు వేయడానికి సమయం పడుతుంది అని అదే కాకుండా పాస్ బుక్ కు కేవలం రెండు యూరియా బస్తాలు ఇస్తున్నారు.

# వినాయక ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**

**వినాయక చవితి ఉత్సవాలకు జిల్లాలో డి.జె ఏర్పాటుకు అనుమతులు లేవులి**

**ప్రజలకు,వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా**

**విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలి**

**సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు**

**ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలి..**



**నల్లగొండ, ఆగస్టు,23 ( అక్షర కలం )**

రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు,డి.జె లకు అనుమతి లేదని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు. డి.జే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపల వద్ద గాని ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదని అన్నారు.గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలకు మరియు ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా చేయరాదు అన్నారు.మండప నిర్వాహకులు ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డు కు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలనీ సూచించారు.సోషల్ మీడియాలో ఇతర మతాల వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా పోస్టులు చేస్తే కఠిన చర్యలు తప్పవని సోషల్ మీడియా పై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.మండప నిర్వహుకులు అవసరమైన అన్ని శాఖల అనుమతులు తీసుకోవాలని కోరారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు.

# సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర సంతాపం

**నల్లగొండ, ఆగస్టు,23 ( అక్షర కలం )**

విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం గారు చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు..విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో వారు క్రీయాశీలక పాత్ర పోషించారని, వారి మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు.. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎన్నికైన సురవరం గారు ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారని అన్నారు.. నిబద్ధతగల నాయకునిగా దేశ రాజకీయాల్లో సురవరం సుధాకర్ రెడ్డి గారు తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు వారినీ కోల్పోవడం చాలా బాధాకరం..సురవరం సుధాకర్ రెడ్డి గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. సురవరం గారి కుటుంబ సభ్యులు, అభిమానులకు మంత్రి కోమటిరెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు..



# మట్టి వినాయకులు ఉచితంగా పంపిణీ..





## పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయకుల ప్రతిష్టించాలని ప్రజలను వేడుకున్న సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు

## వలస సుభాష్



**హుస్నాబాద్, ఆగస్టు 23 (అక్షర కలం)**

సిద్దిపేట జిల్లా కోహెడ మండలం కూరెళ్ళ గ్రామానికి చెందిన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గత రెండు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణ కోసమై ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్టు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ తెలిపారు మట్టి వినాయకులను పూజించడంతోపాటు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేసి వాళ్ళం అవుతామని ఆయన అన్నారు అందుకని హై స్కూల్ విద్యార్థులకు కాలేజీ విద్యార్థులకు మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మట్టి విగ్రహాలను తయారు చేసి విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణకు మేలుకొలిపేందుకు ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేస్తున్నట్టు ఆయన తెలిపారు మట్టి వినాయకులు శ్రేష్టమని కాలుష్య నివారానికి దోద పడతాయని పేర్కొన్నారు పర్యావరణ పరిరక్షణకై మనమంతా మట్టి వినాయకులను పూజిద్దామని ప్రతిభ భూనాడు గణపతి మండపంలో మట్టి వినాయకులను నిర్వాహకులు నెలకొల్పాలని ఆయన కోరారు గ్రామంలో ఉన్న చెరువులు కలుషితం కాకుండా ఉంటాయని ఆయన పేర్కొన్నారు రసాయన రంగులతో తయారైన విగ్రహాలు పెట్టడం వాటిని చెరువులో నిమగ్నం చేయడం తో నీరు కలుషితం అవుతుందని తెలిపారు మట్టి వినాయకుల వల్ల ఇలాంటి కాలుష్యానికి హాని జరగదని ఆయన పేర్కొన్నారు అటువైపు ఆలోచన చేయాలని ప్రజలను కోరారు గణపతి నవరాత్రి ఉత్సవాలు మట్టి వినాయకుల ప్రతిష్టించి భక్తి భావనతో పర్యావరణ కోసం ప్రతి గురు ఆలోచించాలని ఆయన వేడుకున్నారు మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ మట్టి వినాయకుల ప్రతిష్ట చేయాలని ఉద్యమంలో ప్రజలు విద్యార్థులు భాగ్యస్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు రేపటి తరానికి మంచి పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ మహా ఉద్యమం చేపడుతున్నట్టు ఆయనే తెలిపారు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 26న ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారాకో...పాల్గొన్న జిల్లా నాయకులు

**మంగపేట, ఆగస్టు 23 ( అక్షర కలం ) :**

వడగళ్ళ వానతో పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని, యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలని బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏటూరునాగారం బూర్గంపహాడ్ ప్రధాన రహదారిపై మల్లూరులో మామిడిగూడెం క్రాస్ రోడ్డు వద్ద శనివారం ఉదయం ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. వడగళ్ళ వానకు పంట దెబ్బ తినడంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, యూరియా కొరత తీర్చి రైతులకు అందుబాటులో ఉంచాలని నినాదాలు ఇచ్చుకుంటూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతిలు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత యాసంగి సమయంలో కురిసిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులకు ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్టపరిహారం అందించక పోవడం దారుణమన్నారు. వడగళ్ల వాన వానతో నష్టపోయిన రైతులకు వెంటనే నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను అరిగోస పెడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆరోపించారు. రైతును రాజులా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రైతుల పంట పొలాలకు 24 గంటల కరెంట్ అందించాలని, రైతులు రాత్రిపూట పొలాల్లో పడుకునే దుస్థితి నుండి కాపాడాలని, రైతులకు సకాలంలో యూరియా అందించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. యూరియా కోసం రైతులు పడుతున్న ఇబ్బంది కాంగ్రెస్ ప్రభుత్వానికి కనపడడం లేదా అని ప్రశ్నించారు. ఏటూరునాగారం బూర్గంపహాడ్ ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన ధర్నా వలన రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర మేర వాహనాలు నిలిచిపోయాయి. మంగపేట సెకండ్ ఎస్సై సురేష్, ట్రైనీ ఎస్సై శ్రీకాంత్ లు ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు నచ్చ చెప్పి ధర్నా విరమింపచేసేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ శ్రేణులు అందుకు ఒప్పుకోక పోవడంతో ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబును



పోలీసులు బలవంతంగా పక్కకు లాగి నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు. కాగా ఈ ధర్నా కార్యక్రమం గురించి బీఆర్ఎస్ పార్టీ మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ శుక్రవారం మండలంలోని పలు గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కలిసి ధర్నాను విజయవంతం చేయాలని చైతన్యపర్చడంతో మండలంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ధర్నాలో పాల్గొన్నారు. దీంతో గులాబీ నాయకులు ఖుషీ అయ్యారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, రైతు సేవా సహకార సంఘం చైర్మన్ తోట రమేష్, వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద నాయక్, జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి కృష్ణ , తుమ్మ మల్లారెడ్డి, భూక్యా జంపన్న, జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, సోషల్ మీడియా ఇంచార్జి గుడివాడ శ్రీహరి, నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, యడ్లపల్లి నర్సింహా రావు, ఎస్కే.ఖుర్భాన్ ఆలీ, చిలకమర్రి రాజేందర్, బాడిశ నాగ రమేష్, కూనూరు అశోక్, గుండేటి రాజు యాదవ్, భుట్టో, గాదె శ్రీనివాస్ చారి, పూజారి శ్రీనివాస్ , గుమ్మల వీరాస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళలు, యూత్ నాయకులు, రైతులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955